# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | ఆదివారం, 25 - ఆగష్టు - 2024 | సంపుటి : 16 | సంచిక : 29 | పేజీలు 08 | వెల : 6/-


# ఆర్థిక సాయం చేయండి
## వడ్డీ రేట్లు తగ్గించండి

- పెండింగ్ బకాయిలు చెల్లించాలి : కేంద్రఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు రాష్ట్ర ఆర్థిక మంత్రి భట్టి విజ్ఞప్తి
- గత ప్రభుత్వం అప్పులు రూ.31,795 కోట్లను
- రీ షెడ్యూల్ చేసి ఉపశమనం కల్పించాలి



న్యూఢిల్లీ :
రాష్ట్రానికి ఆర్థిక సహాయం చేయాలని, గడిచిన పదేండ్లలో నాటి బీఆర్ఎస్ సర్కార్ తెచ్చిన అప్పులకు వడ్డీ రేట్లు తగ్గించాలని డిప్యూటీ సీఎం, రాష్ట్ర ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం నాడిక్కడ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో రాష్ట్ర ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క భేటి అయ్యారు. దాదాపు అరగంట పాటు సాగిన ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించిన ఎనిమిది ఆర్థిక పరమైన అంశాలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక స్థితిగతులను కేంద్ర మంత్రికి వివరించి సహాయం అందించాలని కోరినట్టు తెలిపారు. కేంద్ర ప్రాయోజిత పథకాల నిధుల ఆర్థిక సాయం చేయండి విడుదలతో పాటు విభజన చట్టం ప్రకారం రాష్ట్రానికి రావాల్సిన నిధుల గురించి విజ్ఞప్తి చేశామన్నారు. గత బీఆర్ఎస్ సర్కార్ పెద్ద మొత్తంలో బడ్జెటేతర రుణాలు చేసిందన్నారు. ఇందులో రూ.31,795 కోట్ల మేర అధిక వడ్డీకి తెచ్చిన రుణాలు ఉన్నాయని గుర్తుచేశారు. జీతాల కంటే ఎక్కువ మొత్తం అప్పులపై వడ్డీకే కట్టాల్సి వస్తోందన్నారు. అలా ఈ అప్పులు రాష్ట్ర ఖజానాపై తీవ్ర రుణ భారాన్ని మోపుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల వాటిని రీ షెడ్యూల్ చేసి కొంత ఉపశమనం కలిగించాలని కేంద్ర మంత్రిని కోరినట్టు చెప్పారు. దీంతో పాటు విద్యుత్ విషయంలో ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణకి రావాల్సిన నిధుల గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. విభజన చట్టం ప్రకారం, తెలంగాణలో తొమ్మిది వెనకబడిన జిల్లాలకు రూ. 50 కోట్ల చొప్పున, ఏడాది రూ.450 కోట్లు విడుదల చేయాల్సి ఉందన్నారు. అయితే గత నాలుగేండ్లుగా ఈ నిధులు విడుదల కాలేదని, మొత్తం రూ. 1,800 కోట్ల బకాయి నిధుల్ని వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ విజ్ఞప్తులపై నిర్మల సీతారామన్ సానుకూలంగా స్పందించారని, త్వరలోనే కేంద్ర, రాష్ట్ర ఉన్నతాధికారులకు సమావేశాన్ని ఏర్పాటు చేసి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు.

# మళ్లీ రిపీట్ కావొద్దు

- మళ్లీ క్షమాపణ కోరా..
- మహిళలన్నా..చట్టమన్నా ఎనలేని గౌరవం
- యథాలాపంగా అన్న మాటకు వివరణ ఇచ్చా : మహిళా కమిషన్ ఎదుట హాజరైన కేటీఆర్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
మహిళలంటే తనకు ఎనలేని గౌరవముందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇటీవల ఓ సమావేశంలో ఆయన చేసిన వ్యాఖ్యలకు మహిళా కమిషన్ నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కేటీఆర్ శనివారం మహిళా కమిషన్ చైర్ పర్సన్‌ను కలిసి సమాధానమిచ్చారు. మహిళా కమిషన్ కార్యాలయానికి చేరుకునేందుకు ఉదయం పది గంటలకే తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి 11 గంటలకు పార్టీ సీనియర్ మహిళా నేతలతో కలిసి మహిళా కమిషన్ ఎదుట హాజరై తాను చేసిన వ్యాఖ్యలపై రాత పూర్తక వివరణ ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ యథాలాపంగా తాను చేసిన వ్యాఖ్యలకు ఇదివరకే క్షమాపణలు కోరానన్నారు. మహిళలన్నా, చట్టమన్నా, రాజ్యాంగబద్ధ సంస్థలన్నా తనకు గౌరవముందనీ, అందుకే స్వయంగా హాజరై సమాధానమిచ్చానని చెప్పారు. రాజకీయాల్లో హుందాతనం ఉండాలనీ, ఒక్కోసారి మాట దొర్లితే క్షమాపణ చెప్పే సంస్కారం ఉండాలన్నారు. అయితే కేటీఆర్ మహిళా కమిషన్ కార్యాలయానికి వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ మహిళా నేతలు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ సందర్భం గా బీఆర్ఎస్, కాంగ్రెస్ మహిళా నాయకుల మధ్య తోపులాట జరిగింది. ఇలాంటి ఘటనలను కూడా కాంగ్రెస్ నాయకులు రాజకీయం చేసే ప్రయత్నం చేస్తున్నారని కేటీఆర్ ఈ సందర్భంగా విమర్శించారు.

### రాష్ట్రంలో మహిళలపై పెరుగుతున్న దాడులు

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో మహిళలపై దాడులు, ఆకృత్యాలు భారీగా పెరిగాయని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. గత ఎనిమిది నెలల్లో జరిగిన సంఘటనల వివరాలతో కమిషన్‌కు ఫిర్యాదు చేసే ప్రయత్నం చేశారు. అయితే మరోసారి వచ్చి ఫిర్యాదు చేయాలని కమిషన్ కోరడంతో తప్పకుండా మళ్లీ వస్తామని అన్నారు. మహిళా జర్నలిస్టులపై జరిగిన దాడులకు సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కేటీఆర్ వెంట ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ కార్పొరేటర్లు, మహిళ నేతలు ఉన్నారు.

# విధానాల రూపకల్పనకు కుల గణనే పునాది



- వ్యవస్థ వెలుపలే 90 శాతం జనాభా
- రిజర్వేషన్ల సీలింగ్ తొలగించి తీరుతాం
- 10 శాతం మంది కోసం రాజ్యాంగం లేదు
- సంవిధాన్ సమ్మాన్ సమ్మేళన్‌లో రాహుల్ వ్యాఖ్యలు

**ప్రయాగ్‌రాజ్:** దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ శనివారం మరోసారి డిమాండు చేశారు. దేశ జనాభాలో 90 శాతం మంది వ్యవస్థ బయట ఉన్నారని, వారి ప్రయోజనాలను కాపాడేందుకు చర్యలు తీసుకోవలసిన ఆవశ్యకత ఉందని ఆయన స్పష్టం చేశారు. విధానాల రూపకల్పనకు కుల గణన పునాదేగాక ముఖ్యమైన సాధనమని కూడా రాహుల్ అభిప్రాయపడ్డారు. శనివారం నాడిక్కడ సంవిధాన్ సమ్మాన్ సమ్మేళనంలో రాహుల్ ప్రసంగిస్తూ..సమాజంలోని వివిధ వర్గాలను భాగస్వాములను చేయడానికి ముందు వారి జనాభా సంఖ్యను నిర్ధారించుకోవలసిన అవసరం ఉందన్నారు. కుల గణన లేకుండా దేశ వాస్తవ పరిస్థితిని అవగతం చేసుకోలేమని, విధానాల రూపకల్పనకు కుల గణన అత్యంత ముఖ్యమైన సాధనమేకాక పునాదని కాంగ్రెస్ భావిస్తోందని రాహుల్ నఅద్నరు. ప్రస్తుతం నిత్యం దాడిని ఎదుర్కొంటున్న భారత రాజ్యాంగాన్ని మార్గదర్శకంగా ఎలా పరిగణిస్తున్నామో సామాజిక-ఆర్థిక సర్వే అయిన కుల గణనను కూడా రెండవ మార్గదర్శకంగా తాము పరిగణిస్తామని ఆయన చెప్పారు. దళితులు, ఓబిసీలు, ఇతర వెనుకబడిన కులాలు, గిరిజనులు, మహిళలు, మైనారిటీలు, ఉన్నత కులాలకు చెందిన జనాభా ఎంత ఉందో తెలుసుకోవడానికి కుల గణన ఒక్కటే మార్గమని ఆయన తెలిపారు. కుల గణన నిర్వహించాలన్న డిమాండు ద్వారా రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి తాము ప్రయత్నిస్తున్నామని రాహుల్ అన్నారు. దేశ జనాభాకు చెందిన 10 శాతం మంది కోసం రాజ్యాంగం లేదని, అది ప్రజలందరి కోసం ఉందని ఆయన స్పష్టం చేశారు. రాజ్యాంగాన్ని కాపాడుతున్నది పేద ప్రజలు, కార్మికులు, గిరిజనులేనని, (గౌతమ్) అదానీ కాదని రాహుల్ వ్యాఖ్యానించారు.

# ఎన్ కన్వెన్షన్ కూల్చివేత..
## సినీనటుడు నాగార్జునకు చెందిన నిర్మాణం నేలమట్టం

- సినీనటుడు నాగార్జునకు చెందిన నిర్మాణం నేలమట్టం
- తెల్లవారుజామునే అనూహ్యంగా రంగంలోకి హైడ్రా
- ఉదయం నుంచి కూల్చివేతలు.. ఐదు గంటల్లో పూర్తి
- హైకోర్టులో నాగార్జున పిటిషన్.. మధ్యంతర స్టే జారీ
- అప్పటికే సింహభాగం పూర్తయిన కూల్చివేత
- 14 ఏళ్ల క్రితం నిర్మాణం.. తమ్మిడికుంట చెరువు
- ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ పరిధిలో 3.30 ఎకరాలు
- నిర్మాణానికి జీహెచ్ఎంసీ అనుమతులు లేవు
- గతంలో కోర్టు స్టే ఆర్డర్లూ లేవు: హైడ్రా



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
చెరువులు, పార్కుల్లో అక్రమ నిర్మాణాల తొలగింపు, ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించేందుకు ఏర్పాటైన హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అసెట్స్ ప్రొటెక్షన్ మానిటరింగ్ ఏజెన్సీ (హైడ్రా) మరో కీలక చర్య చేపట్టింది. ప్రముఖ సినీనటుడు నాగార్జునకు చెందిన హైదరాబాద్‌లోని ఎన్ కన్వెన్షన్ సెంటర్‌ను శనివారం కూల్చివేసింది. ఎన్ కన్వెన్షన్.. ఖానామెట్ గ్రామంలోని తమ్మిడికుంట చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లో ఉందంటూ దానిని నేలమట్టం చేసింది. హైడ్రా అధికారులు.. జీహెచ్ఎంసీ, ఇరిగేషన్, రెవెన్యూ తదితర విభాగాల అధికారులతో కలిసి శనివారం తెల్లవారుజామున 4.30 గంటలకు భారీగా పోలీసులు, యంత్రాలతో కన్వెన్షన్ సెంటర్ వద్దకు వెళ్లారు. ఉదయం 6 గంటల సమయంలో కూల్చివేతలు మొదలుపెట్టి 11 గంటల వరకు సింహభాగం పూర్తి చేశారు. ఆక్రమణల తొలగింపు నేపథ్యంలో మాదాపూర్ నుంచి కూకట్‌పల్లి వైపు వెళ్లే రహదారులను మూసివేసి వాహనాల రాకపోకలను మళ్లించారు. కూల్చివేతలు జరుగుతున్న సమయంలోనే నాగార్జున హైకోర్టును ఆశ్రయించారు. చట్టవిరుద్ధంగా కూల్చివేతలు చేపట్టారని, తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని తెలిపారు. దీంతో కూల్చివేతలను వెంటనే నిలిపివేయాలంటూ న్యాయస్థానం మధ్యంతర స్టే ఇచ్చింది. అయితే అప్పటికే కూల్చివేతలు దాదాపుగా పూర్తయ్యాయి. కన్వెన్షన్ సెంటర్‌తోపాటు చుట్టుపక్కల ఉన్న ఇతర షెడ్లనూ నేలమట్టం చేశారు. ఈ చర్య ద్వారా అందరి సందేహాలను హైడ్రా పటాపంచలు చేసినట్లయింది. ప్రముఖవ్యక్తికి చెందిన కట్టడాన్ని కూల్చివేయడంతో హైడ్రా పేరుతో సామాన్యులపైనే ప్రతాపం చూపిస్తున్నారన్న విమర్శలకు చెక్ పెట్టినట్లయింది. కాగా, ఎన్ కన్వెన్షన్ కూల్చివేత అంశం తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఖానామెట్ గ్రామం సర్వే నెంబర్ 36లో 29.06 ఎకరాల విస్తీర్ణంలో తమ్మిడికుంట చెరువు ఉంది. పక్కనే ఉన్న సర్వే నెంబర్ 11/2లో సినీనటుడు నాగార్జునకు ఎనిమిది ఎకరాల భూమి ఉంది. ఈ భూమిలో 2010లో ఎన్ కన్వెన్షన్, ఇతర నిర్మాణాలను చేపట్టారు. అయితే సర్వే నెంబర్ 11/2లోని మూడు ఎకరాలు తమ్మిడికుంట చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఉందని అధికారులు చెబుతున్నారు. ఇందులోని నిర్మాణాలనే కూల్చివేశారు. కాగా, ఎన్ కన్వెన్షన్.. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఉందంటూ ఉమ్మడి రాష్ట్రంలోనే జీహెచ్ఎంసీకి, రెవెన్యూ విభాగాలకు ఫిర్యాదులందాయి. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన అనంతరం అప్పటి ప్రభుత్వం ఎన్ కన్వెన్షన్ సెంటర్‌కు నోటీసులు జారీ చేసింది. అనుమతి పత్రాలు, స్థల యజమాన్యపు హక్కు వివరాలు ఇవ్వాలని పేర్కొంది. కానీ, యజమానుల నుంచి సమాధానం రాకపోవడంతో.. దానిని అనుమతి లేని నిర్మాణంగా పరిగణించి కూల్చివేతకు రంగం సిద్ధం చేసింది. దీంతో ఎన్ కన్వెన్షన్ యాజమాన్యం కోర్టుకు వెళ్లింది. పట్టా భూమిలో నిర్మాణం ఉందని, చెరువు/ప్రభుత్వ భూమి కాదని పేర్కొంటూ పిటిషన్ దాఖలు చేసింది. కోర్టు ఆదేశాల మేరకు జీహెచ్ఎంసీ, రెవెన్యూ, ఇరిగేషన్ విభాగాలు సంయుక్తంగా సర్వే నిర్వహించి ఎన్ కన్వెన్షన్.. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లోనే ఉన్నట్లు నిర్ధారించారు. అయితే ఎఫ్‌టీఎల్ నిర్ధారణ సక్రమంగా లేదంటూ కన్వెన్షన్ యాజమాన్యం 2017లో మరోసారి మియాపూర్‌లోని అదనపు జిల్లా జడ్జి కోర్టును ఆశ్రయించింది. అప్పటి నుంచి కేసు పెండింగ్‌లో ఉంది. దీంతో ప్రభుత్వ విభాగాలు కూడా కూల్చివేతల దిశగా ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

### కూల్చివేతకు భారీ కసరత్తు!

ఎన్ కన్వెన్షన్ కూల్చివేతకు ముందు హైడ్రా భారీగానే కసరత్తు చేసినట్లు సమాచారం. చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఎన్ కన్వెన్షన్ నిర్మాణం జరిగినట్లు 'జనం కోసం' అనే స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఈ నెల 20న హైడ్రాకు ఫిర్యాదు చేశారు. మరోవైపు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కూడా ఎన్ కన్వెన్షన్‌పై చర్యలు తీసుకోవాలంటూ లేఖ రాశారు.

TIMES OF VARTHA (25-08-24)MAA_times of varha main (13-2).qxd 8/25/2024 6:06 AM Page 2



## రాణాకలాన్ గ్రామానికి స్వర్గధామ రథం అందజేత





టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని రాణాకలాన్ గ్రామానికి చెందిన మంగల్‌పల్లి నర్సింలు తన తల్లిదండ్రులైన మంగల్ పల్లి పెద్ద గంగారాం, సరస్వతిల జ్ఞాపకార్థం గ్రామానికి స్వర్గధామ రథం అందజేశారు.వృత్తిరీత్యా సాఫ్ట్వేర్ గా పనిచేస్తున్న నర్సింలు 2.5లక్షల వ్యయంతో స్వర్గధామ రథ ంను తయారు చేయించి శనివారం గ్రామ పెద్దల సమక్షంలో గ్రామపంచాయతీకి అప్పగించారు.ఈ కార్యక్రమంలో తాజామాజి సర్పంచ్ భాస్కర్ రెడ్డి, ఆకుల సురేష్,రాజారెడ్డి,గోపికృష్ణ, అరవింద్,సాయిరెడ్డి,సునీల్, సంతోష్,తదితరులు ఉన్నారు.

## శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు



టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

దక్షిణ భారతదేశంలో ఏకైక అష్టముఖీ కొనేరుగల ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.శ్రావణమాసం సందర్భంగా ఆలయం వద్దగల అష్టముఖీ కొనేరులో స్నానాలు ఆచరించి శివాలయాన్ని, శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే ఆలయం వద్ద పలువురు సత్యనారాయణ వ్రతాలు చేపట్టారు. ఆలయం ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు.

## హైకోర్టు న్యాయమూర్తులకు ఘన స్వాగతం



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సుజోయ్ పాల్, జె. శ్రీనివాస్ రావు శనివారం నిజామాబాద్ పర్యటనకు హాజరైన సందర్భంగా జిల్లా ఉన్నతాధికారులు వారికి ఘన స్వాగతం పలికారు. జిల్లా కోర్టు భవన సముదాయంలోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కాన్ఫరెన్స్ హాల్ లో మూడు రోజుల పాటు కొనసాగిన కమ్యూనిటీ మీడియేటర్ల శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి హైకోర్టు న్యాయమూర్తులు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ముందుగా వారు స్థానిక రోడ్లు భవనాల శాఖ అతిథి గృహం వద్దకు చేరుకుని, పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా జడ్జి సునీత కుంచాల, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, ఆయా శాఖల జిల్లా అధికారులు, న్యాయ శాఖ అధికారులు, న్యాయవాదులు, బార్ అసోసియేషన్ ప్రతినిధులు హైకోర్టు జడ్జీలను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. అనంతరం జిల్లా జడ్జి, కలెక్టర్ తో హైకోర్టు న్యాయమూర్తులు అతిథి గృహంలో కొద్దిసేపు భేటీ అయ్యారు.

## హైకోర్టు ప్రభుత్వ న్యాయవాదిని సన్మానించిన బార్ అసోసియేషన్




టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రభుత్వ న్యాయవాది మహేష్ రాజే శనివారం రోజు నిజామాబాద్ బార్ అససియేషన్ సందర్శించిన సందర్భంగా ఆయనను బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. బార్ అసోసియేషన్ జిల్లా కోర్టు ఆవరణ పరిస్థితులను బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వివరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కోశాధికారి అందేల దీపక్, మీడియేటర్లు బాలకృష్ణ, ఇంద్రా కుమారి, ఆసిఫ్, న్యాయవాదులు రాజ్ కుమార్ సుబేదర్, దేవ్ దాస్ చందక్, మంజిత్ సింగ్, శ్రీనివాస్, శుభం, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# వివాదాలు ఉన్నచోటే పరిష్కారాలు ఉంటాయి

## మీడియేటర్స్ శిక్షణ ముగింపులో హైకోర్టు జడ్జ్ జస్టిస్ సుజోయ్ పాల్




టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

పౌర సమాజంలో వివాదాలు ఎక్కడ ఉంటాయో పరిష్కారాలు అక్కడే ఉంటాయని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, తెలంగాణ రాష్ట్ర న్యాయసేవ అధికార సంస్థ కార్యనిర్వాహక చైర్మన్ జస్టిస్ సుజయ్ పాల్ అభివర్ణించారు. జిల్లా న్యాయసేవ అధికార సంస్థ సహకారంతో తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ నిజామాబాద్ జిల్లా కోర్టు ప్రాగణంలోని న్యాయసేవ సదన్ లో నిర్వహించిన కమ్యూనిటీ మిడియ్యేటర్స్ కు మూడు రోజులపాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం ముగింపు ఉత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రదానోపన్యాసం చేశారు. మనుషుల మధ్య తలెత్తిన వివాదాలు మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకునే వీలు ఉన్నదని తెలిపారు. మధ్యవర్థిత్వానికి ప్రాచీన చరిత్ర ఉన్నదని, ఆ స్ఫూర్తితో మధ్యవర్థిత్వ చట్టం అమలు చేయబడుతున్నదని తెలియజేశారు. జాతిపిత మహాత్మాగాంధీ దక్షిణ ఆఫ్రికాలో నివసిస్తుకాలంలో మధ్యవర్థిత్వ వ్యవస్థకు ఎనలేని ప్రాధాన్యం కల్పించారని అన్నారు. భార్యాభర్తల మధ్య ఉన్న అంతర్గత సమస్యలు చట్ట సంబందితమైనవా... అంటూ జస్టీస్ సుజొయ్ ప్రశ్నిస్తు అవన్ని కుటుంబ సభ్యుల మధ్య పరిష్కరించుకువెనని పేర్కొన్నారు. వృద్ధులైన తల్లిదండ్రులను పోషించని వారి సంతానం మధ్యవర్థిత్వ భాషను అర్థం చేసుకోవాలని కోరారు. కుటుంబ వివాదాలు అన్ని కూడా సామాజిక సమస్యలేనని ఆయన తెలిపారు. సమాజపు సమూహాములో సమస్యలను మధ్యవర్థిత్వంతో శాశ్వత పరిష్కారం చేసుకోవచ్చని అన్నారు. మనిషికి వచ్చే ఒక వైరస్ మనుషుల మధ్యకు చాలా వేగంగా విస్తరించినట్లుగా మంచి విషయాలు అంతే త్వరగా చేరాలని జస్టిస్ సుజొయ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. సమాజంలోని అన్ని కమ్యూనిటీలకు చెందిన వ్యక్తులతో కమ్యూనిటీ మిడియేటర్లను ఏర్పాటు చేసి మధ్యవర్థిత్వ విలువలు, ప్రయోజనాలు తెలియజేస్తూ రాష్ట్రంలోనే ప్రప్రథమంగా నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలోని వారికి శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జె. శ్రీనివాస్ రావు ప్రసంగిస్తూ ఒక భవనానికి పునాది ఎంత బలమైనదో మధ్యవర్థిత్వానికి కమ్యూనిటీ మెడియేటర్స్ అంత బలమైన వారని తెలిపారు. ప్రజా సమూహాలలో నెలకొన్న సమస్యలను తొలగించడంలో మధ్యవర్థిత్వ ప్రతినిధుల పాత్ర గణనీయమని అన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసె వారికి పరిస్థితులపై, సమస్యలపై అవగాహన ఉంటుందని కమ్యూనిటీ మెడియేటర్స్ రోల్ మోడల్ గా నిలుస్తారని జస్టిస్ రావు ఆశాభావం వ్యక్తం చేశారు. మనుషుల మధ్య నెలకొన్న చిన్న, చిన్న విభేదాలు మొదటి దశలోనే తెంచివేయాలని సూచించారు.

నేర రహిత సమాజం నిర్మించడానికి కృషి చేయాలని కోరారు. వివాదా లను, సమస్యలను ఎదుర్కొంటున్న వారికి, వారివారి గ్రామం, గల్లీలోనే పరిష్కారం లభిస్తుందనే విశ్వసాన్ని కలిగించాలని అన్నారు. కమ్యూనిటీ మెడియేటర్స్ పైన గురుతరమైన బాధ్యతలు ఉన్నాయని జస్టిస్ శ్రీనివాస్ రావు గుర్తు చేశారు. నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చైర్ పర్సన్ సునీత కుంచాల మాట్లాడుతూ సమయానికి కూలంగా సమస్యలు విని, అర్థం చేసుకుని న్యాయార్ధులను పరిష్కరించుకునే దిశగా ప్రేరేపించాలని అన్నారు. కామారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చైర్మన్ వర ప్రసాద్ మాట్లాడుతూ లోక్ అదాలత్, మధ్యవర్థిత్వ వ్యవస్థలలో కమ్యూనిటీ మెడియెటర్స్ ప్రధాన భూనిక నిర్వహించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర న్యాయసేవ అధికార సంస్థ సభ్య కార్యదర్శి సి. హెచ్. పంచాక్షరీ కార్యక్రమంలో వందన సమర్పణ చేశారు. మూడు రోజుల కమ్యూనిటీ మెడియేటర్స్ శిక్షణ తరగతులలో ప్రెజెంటేషన్స్ ఆఫ్ మొమెంటర్స్ డాక్టర్ మహ్మద్ శమీమ్, గిరిబాల సింగ్ మధ్యవర్థిత్వానికి సంబందించిన సూక్ష్మఅర్థాలను వివరించారు. కార్యక్రమానికి వ్యాఖ్యాతగా జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి వ్యవహరించారు. కార్యక్రమంలో అదనపు జిల్లాజడ్జిలు శ్రీనివాస్, ఆశాలత, సీనియర్ సివిల్ జడ్జి శ్రీకాంత్ బాబు, జూనియర్ సివిల్ జడ్జిలు గోపికృష్ణ, చైతన్య, హరి కుమార్, శ్రీనివాసరావు, చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ రాజ్ కుమార్ సుబేదార్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ ఉదయ కృష్ణ, ప్రమోద్, శుభం, న్యాయవాదులు మానిక్ రాజు, ఆశా నారాయణ, అంకిత, రణదీశ్, న్యాయసేవ సంస్థ పర్యవేక్షకులు పురుషోత్తం గౌడ్, చంద్రసేన రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వివిధగ్రామాలో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణి




టైమ్స్ ఆఫ్ వార్త –మాక్లూర్

మాక్లూర్ మండల వివిధగ్రామలాలో సీఎం సహాయానిది చెక్కులను ఆర్మూర్ నియోజకవర్గం ఎమ్మెల్లె పైడి రాకేష్ రెడ్డి బాధితులకు పంపిణి చేశారు.ఒడ్డడ్ పల్లి, మదన్ పల్లి, ముత్యం పల్లి, మానిక్ బండార్ అమ్రాద్ బోర్గం గ్రామాల లబ్దిదారులు సీఎం సహాయనిదికి దరకాస్తు చేసుకోగ, అవి విడుదలయిన సందర్భముగా శనివారం బాధితులకు 109 చెక్కులను ఎమ్మెల్లె పైడి రాకేష్ రెడ్డి పంపిణి చేశారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ,రాజకీయాలను, మతాలను, కులాలను, చూడకుండా, అర్హులైన అందరికి చెక్కులు రావడం జరిగిందన్నారు. ప్రభుత్వపథకాలు నిజమైన లబ్ధిదారులు వచ్చేల చూస్తానని,వచ్చేనెల సెప్టెంబర్ నుంచి రేషన్ కార్డు ధరఖాస్తులు, పింఛన్ దారుల ధరకాస్తులు పరిష్కరించుడం జరుగుతుందని తెలియజేశారు. ఇండ్లులేనివారికి, 5 లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రజలంత రాజకీయాలకు అతితంగా అభివృద్ధి కోరుకోవాలని అన్నారు. హిందువులంతా ఐక్యంగా యుండి, హిందూమతం ఇతరులకు ఆదగర్శనంగా యుండాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ క్రాంతి,మాక్లూర్ మండల బీజేపీ అధ్యక్షులు రామావత్ సురేష్ నాయక్, జిల్లాబీజేపీ కార్యదర్శి గంగోని సంతోష్,ఆర్మూర్ నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్గో గంగోని వినోద్, గంగారెడ్డి, రాజేశ్వర్, మాజీ ఎంపీటీసీగోవురు ఒడ్డెన్న, రమేష్,మోహన్,శివాలాల్ ఇతర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు







టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఎడపల్లి మండలంలోని గవర్నమెంట్, ప్రైవేటు స్కూళ్లలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.రాధ కృష్ణుని వేషధా రణలో విద్యార్థులను అందంగా అలంకరించారు.పాఠశాలలకు సోమ వారం సెలవు కావడంతో శనివారం నాడు జన్మాష్టమి వేడుకలు విద్యార్థులు,ఉపాధ్యాయులు ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు.పలు గ్రామాల్లోని ప్రైమరీ స్కూళ్లలో అలాగే జాన్కంపేట్ గ్రామంలోని ఇమేజ్ పబ్లిక్ స్కూల్లో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహి ంచారు.శ్రీకృష్ణుని వేషధారణలో ఉన్న విద్యార్థులతో పాటు పలువురు విద్యార్థిని విద్యార్థులు ఉట్టిని కొట్టేందుకు పోటీ పడ్డారు. అనంతరం విద్యార్థులకు ప్రసాదాన్ని వితరణ చేశారు.

# ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర 7వ మహాసభలను జయప్రదం చేయండి




### పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు ఆకుల అరుణ పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 2 వరకు హైదారాబాద్ లో జరిగే ప్రగతీ శీల మహిళా సంఘం 7వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షురాలు ఆకుల అరుణ కోరారు. రాష్ట్ర మహాసభల పోస్టర్స్ ను నిజామాబాద్ నగరంలో కోటగల్లి నీలం రామచంద్రయ్య భవన్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆకుల అరుణ మాట్లాడుతూ ప్రగతిశీల మహిళా సంఘం 1974లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యార్థినిల మహిళల సమస్యల పరిష్కారం కోసం ఆవిర్భవించిందని, అర్థ శతాబ్ద కాలంగా మహిళలపై వేధింపులకు అసభ్య సాహిత్యానికి వరకట్న హత్యలకు వ్యతిరేకంగా మహిళల సమస్యలపై మహిళా సంఘం ఉద్యమించిందని, నేడు దేశంలో మహిళలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, నిత్యం హత్యలు అత్యాచారాలు జరుగుతున్నాయని చెప్పారు. ప్రస్తుతం ఉన్న మహిళ చట్టాలను ప్రభుత్వాలు అమలు చేయటం లేదని, ప్రగతీ శీల మహిళా సంఘం పిఓడబ్ల్యు తెలంగాణ 7వ రాష్ట్ర మహాసభలు నిర్వహించకుంటుందని తెలిపారు. ఈ మహాసభలో మహిళా ఉద్యమ కర్తవ్యాలను భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోవడం జరుగుతుందని, రాష్ట్ర మహాసభలకు వివిధ రాష్ట్రాల నుంచి మహిళా ప్రతినిధులు పాల్గొంటారని వివరిస్తూ మొదటిరోజు భారీ ర్యాలీ బహిరంగ సభ ఉంటుందని, మిగతా రెండు రోజులు ప్రతినిధుల సభలు జరుగుతాయని తెలిపారు. మహాసభలకు మహిళాలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్ష కార్యదర్శులు నీలం లక్ష్మి, గొంట్యల సంజన, నాయకులు స్వప్న, అనంత, రేఖ, రాజేశ్వరి, జిల్లా నాయకురాలు దేవిక తదితరులు పాల్గొన్నారు.

## బిసి సంక్షేమ వసతి గృహాల సమస్యలు పరిష్కరించాలి

### పి డి ఎస్ యు ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ అధికారికి వినతి

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ




నిజామాబాద్ నగరంలో గల బిసి బాలబాలికల సంక్షేమ వసతి గృహాల సమస్యలు పరిష్కారించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి స్రవంతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ గ్రామాల నుంచి, వివిధ జిల్లాల నుంచి పేద విద్యార్థులు తమ చదువుల నిమిత్తమై నిజామాబాద్ జిల్లా కేంద్రానికి రావడం జరుగుతుందని తెలిపారు. కానీ విద్యార్థుల సంఖ్యకు తగిన విధంగా ప్రభుత్వ హాస్టల్లు లేకపోవడం, ఉన్న హాస్టల్లో మౌలిక వసతులు లేకపోవడం బాధాకరమన్నారు. ప్రతి సంవత్సరం విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నా నగరంలో కేవలం బాలురకు మూడు బాలికలకు మూడు చొప్పున ప్రభుత్వ హాస్టల్లు ఉండడం బాధాకరమన్నారు. కాబట్టి విద్యార్థుల సంఖ్యకు తగిన విధంగా హాస్టల్లో వసతులను ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. నాందేవాడ, మిర్చి కాంపౌండ్ బాలుర వసతి గృహం కూలిపోయే స్థితిలో ఉందని, విద్యార్థులు ప్రాణాలు అరచేతుల పెట్టుకుని ఉంటున్నారని తెలిపారు. వెంటనే బీసీ బాల బాలికల వసతి గృహాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాల్సిందిగా కోరారు. అదేవిధంగా విద్యార్థులకు స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాల్సిందిగా, మౌలిక సదుపాయాలు కల్పించాల్సిందిగా కోరారు. హాస్టల్ వసతి కొరకు దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి హాస్టల్ వసతి ఇవ్వాల్సిందిగా కోరారు. కళాశాలలకు సమీపంలో ఉండే విధంగా నూతన భవనాలు నిర్మించాల్సిందిగా కోరారు. పెండింగ్ లో ఉన్నటువంటి సంక్షేమ వసతి గృహాల అద్దే భవనాల బిల్లులను, విద్యార్థుల మెస్ కాస్మోటిక్ ఛార్జీలను విడుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వారానికి ఒక్కసారైనా జిల్లా అధికారులు సంక్షేమ వసతి గృహాలను సందర్శించి సమస్యలను తెలుసుకొని పరిష్కరించాల్సిందిగా, సంక్షేమ వసతి గృహాల్లోని సమస్యలన్నింటిని పరిష్కరించే విధంగా జిల్లా అధికార యంత్రాంగం, జిల్లా కలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థులు లు ఉధృతం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నసీర్, సంతోష్, శన్ను వర్మ, నిఖిత, దివ్య రాణి తదితరులు పాల్గొన్నారు.





టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం, 25-08-2024



# నూతన ఆర్ఓఆర్ ముసాయిదా బిల్లు

## 2024 పై చర్చా వేదిక

### అభిప్రాయాలను ప్రభుత్వానికి నివేదిస్తాం : కలెక్టర్ వెల్లడి

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కలెక్టరేట్

ధరణి సమస్యల శాశ్వత పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన నూతన రెవెన్యూ చట్టం – 2024 ముసాయిదాపై వివిధ వర్గాల వారి అభిప్రాయాలను సేకరించేందుకు వీలుగా శనివారం నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో చర్చా వేదిక కొనసాగింది. జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ హనుమంతు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్య నారాయణ గుప్తా, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, మార్క్ ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డితో పాటు న్యాయవాదులు, రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగులు, రైతులు, రైతు సంఘాల ప్రతినిధులు హాజరై నూతన రెవెన్యూ చట్టంలోని ముసాయిదా అంశాలపై సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.., చర్చా వేదిక ద్వారా వెల్లడైన అందరి అభిప్రాయాలను క్రోఢీకరించి ప్రభుత్వానికి పంపిస్తామని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికే నూతన ఆర్.ఓ.ఆర్ ముసాయిదా బిల్లు – 2024 పై ప్రజల నుంచి సీసీఎల్ఏ వెబ్సైట్ ద్వారా సూచనలు, సలహాలు స్వీకరించడం జరిగిందని గుర్తు చేశారు. జిల్లా స్థాయిలోనూ మేధావులు, రెవెన్యూ చట్టం పట్ల అవగాహన కలిగి ఉన్న వారి అభిప్రాయాలను తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్చా వేదిక కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. రెవెన్యూ అధికారులు, ఉద్యోగులు సైతం తమ దైనందిన విధుల నిర్వహణ సందర్భంగా గమనించిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తేవాలని సూచించారు. ఈ సందర్భంగా నూతన ముసాయిదా చట్టంలోని అంశాల గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎల్. రమణ్ రెడ్డి తెలియజేశారు. ఈ చర్చా వేదికలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ సంకేత్, ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్ నాయక్, ఆర్డీఓలు రాజేంద్రకుమార్, అంబదాస్ రాజేశ్వర్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## మాక్లూర్ కేంద్రంలో ఆరోగ్య శిబిరం



టైమ్స్ ఆఫ్ వార్త –మాక్లూర్

మాక్లూర్ కేంద్రములో ఆరోగ్యాశిబిరం నిర్వహించారు. జిల్లఆరోగ్యాశాఖ ఆదేనుసారం, మాక్లూర్ గ్రామపంచయతి కార్యాలయ ఆవరణలో, మాక్లూర్ ప్రధామిక కేంద్రం డాక్టర్ ప్రకాష్ పర్యవేక్షణలో, శనివారం వైద్యశిబిరం నిర్వహించారు . ఈ సందర్భంగా 58 మందిని పరీక్షించి, వివిధరాకాల వ్యాధులకు మందులు అందించారు. 9 మందికి జ్వరం కలిగి యుండటంతో,వారి రక్త నమూనాలను రక్తపరీక్షలకై సేకరించారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రకాష్ తోపాటు సిహెచ్ ఒ వెంకటేష్,సూపర్వైజర్ సురేష్, సుధాకర్, ప్రమీల, ఎఎన్ ఎం, ఆశాలు పాల్గొన్నారు.

## ఎడపల్లిలో మూడు ఇసుక టిప్పర్ల స్వాధీనం



టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

ఎడపల్లి మండలం మీదుగా శనివారం ఎలాంటి అనుమతులు లేకుండా బోధన్ నుండి నిజామాబాద్ వైపు ఇసుకను తరలిస్తుర‌న్న సమాచారం మేరకు మూడు ఇసుక టిప్పర్లను ఎడపల్లి తహసీల్దార్ ధన్వాల్ పట్టుకొన్నట్లు వంశీకృష్ణ రెడ్డి తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఎస్సై పేర్కొన్నారు. ఎలాంటి పత్రాలు లేని మూడు ఇసుక టిప్పర్లను పట్టుకోవడం జరిగిందని, అనుమతులు లేకుండా ఎవరైనా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అనన్య విషాద సంఘటన చాలా బాధాకరం

### కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే ధన్ పాల్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఆనంద్ నగర్ లో ఇటీవల మురుగు కాల్వలో పడి చనిపోయిన అనన్య కుటుంబాన్ని అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త పరామర్శించారు. సంఘటనకు గల వివరాలు స్థానికులతో, అధికారులతో మాట్లాడి తెలుసుకున్న ధన్ పాల్ అనంతరం మీడియాతో మాట్లాడుతు జరిగిన విషాద సంఘటన చాలా బాధాకరమైందని, తను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి మునిసిపల్ కమీషనర్, అధికారులకు పలుమార్లు చెప్పడం హెచ్చరించడం జరిగిందని అన్నారు. నగరంలో లోతట్టు ప్రాంతాలలో డ్రైనేజీ, రోడ్స్, నాలా కబ్జాల సంబంధిత సమస్యలపై దృష్టి పెట్టాలని సూచించిన ఇప్పటివరకు పూర్తి స్థాయిలో పనులు జరగకపోవడం పై మండిపడ్డారు. మునిసిపల్ అధికారుల నిర్లక్షనికి నిండు ప్రాణం పోయిందని ఆవేదన వ్యక్తం చేసారు. నగరంలో ఇప్పటికి కనీసం వీధి ద్విపాల కల్పనలో కూడా మునిసిపల్ శాఖ ఫెయిల్ అయ్యిందని, అధికారులు ఇప్పటికైనా చిత్తశుద్ధితో పనిచేయాలనీ సూచించారు. నిర్లక్ష్యం వహిస్తే తగిన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. నగర సమస్యల పై జిల్లా కలెక్టర్ ప్రతేక చొరవ తీసుకొని డ్రైనేజీ, రోడ్స్, వీధిద్విపాల కల్పన వంటి కనీస మౌలిక సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేసారు. అనన్య కుటుంబానికి పదివేల ఆర్థికసహాయం, నిత్యావసర సరుకులు అందించి కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి 27వ డివిజన్ కార్పొరేటర్ వెల్డింగ్ నారాయణ, 9వ డివిజన్ కార్పొరేటర్ సాదు సాయి వర్ధన్, బిజెపి నాయకులు ఇల్లేందుల ప్రభాకర్, మఠం చిరంజీవి, అంబదాస్ రావు, హరీష్, వెంకటరమణ, కోడూరు నాగరాజు, మఠం రవి, నాయకులు పాల్గొన్నారు.



## బూత్ స్థాయిని బలపర్చేందుకు సభ్యత్వ నమోదు కీలకం



### 8800002024 నంబర్ కు మిస్డ్ కాల్ ఇచ్చి సభ్యత్వ నమోదు చేసుకోవాలి

### బిజెపి సభ్యత్వ నమోదు కార్యశాల కార్యక్రమంలో నేతలు

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

భారతీయ జనతా పార్టీ బూత్ స్థాయిలో మరింత బలపడాలంటే సభ్యత్వ నమోదు ప్రక్రియ చాలా కీలకమని భారతీయ జనతా పార్టీ నేతలు పిలుపునిచ్చారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులచారి అధ్యక్షతన జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యశాల నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సంస్థ గత నిర్మాణంలో భాగంగా సెప్టెంబరు 1 నుంచి 25 వరకు మొదటి విడత సభ్యత్వం నమోదు, అక్టోబర్ 1 నుంచి 25 వరకు రెండో విడత సభ్యత్వం నమోదు ప్రారంభం కానుంది అన్నారు. ఈ సభ్యత్వ నమోదులో పార్టీ కార్యకర్తలు, పార్టీ అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఆగస్టు 26 నుంచి 30 వరకు మండలస్థాయి కార్యశాలలు, ఆగస్టు 31న పోలింగ్ బూత్ స్థాయి కార్యశాల నిర్వహించాలని నిర్ణయించారు. 8800002024 ఈ నంబర్ కు మిస్డ్ కాల్ ఇచ్చి భారతీయ జనతా పార్టీ సభ్యత్వం తీసుకొని దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలన్నారు. దేశంలో అత్యధికంగా సభ్యతాలు ఉన్న పార్టీ బీజేపీ, బిజెపి పార్టీ పోలింగ్ బూత్ స్థాయి నుంచి మరింత బలపడాలంటే సభ్యత్వ నమోదు విజయవంతం ఎంతో కీలకం అన్నారు. ప్రతి పోలింగ్ బూత్ నుంచి కచ్చితంగా 200 సభ్యత్వం చేయాలని సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో పల్లె గంగారెడ్డి, పెద్దొళ్ళ గంగారెడ్డి, న్యాలం రాజు, పొతన్కార్ లక్ష్మీనారాయణ, గద్దె భూమన్న, శివరాజ్ కుమార్, మేక సంతోష్, శివప్రసాద్, అసెంబ్లీ కన్వీనర్లు, మండల అధ్యక్షులు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## అనన్య కుటుంబానికి నష్టపరిహారం అందించేలా ప్రభుత్వం బాధ్యత వహించాలి



### టిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుకు వినతి

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

ఇటీవల కాలువలో మరణించిన అనన్య కుటుంబానికి ప్రభుత్వం తరఫున నష్టపరిహారం అందించేందుకు ప్రభుత్వం బాధ్యత వహించాలని కోరుతూ టిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుకు వినతి పత్రం అందజేశారు. మాజీ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ బిగాల ఆదేశానుసారం కలెక్టర్, కమిషనర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఇటీవల కురిసిన భారీ వర్షానికి వర్ని రోడ్లో గల నాలాలో పడి అనన్య (2) మృతి పట్ల బిగాల వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. అయితే వారి కుటుంబ పరిస్థితిని పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాలకు వివరించగా చలించి పోయిన మాజీ ఎమ్మెల్యే వెంటనే జిల్లా కలెక్టర్ కు ఫోన్ చేసి ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందించాలని కోరారు. అదేవిధంగా పార్టీ నాయకులను జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, మున్సిపల్ కమిషనర్ మకరంధ్ కు వినతి పత్రాలు అందజేయాలని ఆదేశించగా శనివారం జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ కు బిఆర్ఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. త్వరలోనే అనన్య కుటుంబ సభ్యులకు న్యాయం జరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు సిర్ప రాజు, కార్యదర్శి ఎనగందుల మురళి, సత్య ప్రకాష్, కార్పొరేటర్ విక్రమ్ గౌడ్, పోల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ముసాయిదా చట్టాన్ని స్వాగతిస్తున్నాం

### ఎమ్మెల్యేలు ధన్పాల్ సూర్యనారాయణ, పైడి రాకేష్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

ప్రభుత్వం రూపొందించిన నూతన ముసాయిదా చట్టాన్ని స్వాగతిస్తున్నామని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. అయితే, క్షేత్రస్థాయిలో చట్టాల అమలు పకడ్బందీగా జరగాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. చిన్న, సన్నకారు రైతులకు లబ్ధి చేకూరేలా, సత్వరమే వారి సమస్యలు పరిష్కారం అయ్యేలా నూతన చట్టం దోహదపడాలని ఆకాంక్షిస్తూ, ఈ దిశగా అధికారులందరూ అంకితభావంతో విధులు నిర్వర్తిస్తారనే ఆశాభావాన్ని వ్యక్తపర్చారు. గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరించాలని జిల్లా రెవెన్యూ అసోసియేషన్ ప్రతినిధులు, రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగులు, ఆయా మండలాల తహసీల్దార్లు తమ అభిప్రాయాలను వెల్లడించారు. భూ సంబంధిత అంశాలతో కూడిన సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రత్యేక ట్రిబ్యునల్ ను ఏర్పాటు చేసి, ఆర్డీఓలకు అప్పిలేట్ అథారిటీ అధికారం కల్పించాలని కోరారు. చర్చా వేదికకు హాజరైన రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగులకు, న్యాయవాదులకు, రెవెన్యూ అసోసియేషన్ ప్రతినిధులకు, రైతులకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. చర్చా వేదికలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ సంకేత్, ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్ నాయక్, ఆర్డీఓలు రాజేంద్రకుమార్, అంబదాస్ రాజేశ్వర్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.




## సూర్య ఆరోగ్య సంస్థ ఆధ్వర్యంలో

## 220మంది విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు



టైమ్స్ ఆఫ్ వార్త – మాక్లూర్

నందిపేట్ మండలం ఐలాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, సూర్య ఆరోగ్య సంస్థ కస్పశ్యామ్ సహాకారంతో, సుమారు 220మంది విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు.వీరిలో కొందరికి కళ్లద్దాల అవసరం ఉందని,వారికి త్వరలోనే శ్యామ్ చేతుల మీదుగా కళ్లద్దాలు పంపిణి చేస్తామని, సూర్య ఆరోగ్య సంస్థ వారు తెలిపారు.అలాగే నేడు కస్ప శ్యామ్ సహకారంతో నిర్వహించే ఉచిత మెగా ఆరోగ్య శిబిరాన్ని, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నారని సంస్థ తెలియజేసింది .ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి రాజేంద్రకుమార్ విక్రమ్, శ్రీకాంత్ ,వినోద్ కుమార్, గ్రామ పెద్దలు కస్ప శ్యామ్, రాహుల్, విద్యాని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## చెడు వ్యసనాలతో భవిష్యత్తు నాశనం

### యువత మత్తుకు దూరంగా ఉండాలి

### బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్

టైమ్స్ ఆఫ్ వార్త–మంచిర్యాల జిల్లా ప్రతినిధి

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయి, మాదకద్రవ్యాలు సిగరెట్, గుట్కా, ఆల్కహాల్ వంటి చెడు వ్యసనాలకు ఆకర్షితులై, భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ సూచించారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి ఉత్తర్వుల మేరకు మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఆదేశానుసారం శనివారం జిల్లాలోని బెల్లంపల్లి 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాలలో గంజాయి, మాదకద్రవ్యాల వాడుకం, వాటి వల్ల కలిగే నష్టాలు, సైబర్ నేరాలు, తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బెల్లంపల్లి రూరల్ సిఐ సయ్యద్ అఫ్జలూద్దీన్ ఆద్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసిపి రవికుమార్ మాట్లాడుతూ, గంజాయి తదితర మాదకద్రవ్యాలపై అవగాహన ప్రతి ఒక్కరికి అవసరమని, గంజాయి, మాదకద్రవ్యాలు, సిగరెట్, గుట్కా, ఆల్కహాల్ వంటి చెడు వ్యసనాలకు యువత ఆకర్షితులై, జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. బెల్లంపల్లి పట్టణంలో ఎవరైనా గంజాయి అమ్మిన, పీల్చిన, పోలీసుల దృష్టికి తీసుకురావాలని, గంజాయి మహమ్మారి నిర్మూలనలో తమ వంతుగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. విద్యార్థిని విద్యార్థులు భారత ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, విద్యార్థులందరూ స్నేహపూర్వకంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిస కాకుండా, ఉన్నత చదువులు చదువుకొని, జీవితంలో మంచి స్థాయికి వచ్చి, వారి తల్లిదండ్రులకు, చదువుకున్న విద్యాసంస్థలకు, ఊరికి మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం ఇటీవల యాంటీ డ్రగ్స్ అంశంపై నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి 2టౌన్ ఎస్ఐ మహేందర్, పాఠశాల కరస్పాండెంట్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (25-08-24)MAA_times of varha main (13-2).qxd 8/25/2024 6:06 AM Page 4



## బోర్లం శ్రీ ఆది బసవేశ్వర ఆలయ ప్రాంగణంలో అన్నప్రసాద వితరణ మహోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ

శ్రావణమాస చివరి శనివారం కావడంతో బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం శ్రీ ఆది బసవేశ్వర జాతర నిమిత్తం బోర్లం బసవేశ్వర మఠ పీఠాధిపతి శ్రీ సద్గురు సోమలింగే శివాచార్య మహారాజ్ స్వామిజి ఆధ్వర్యంలో గ్రామస్తుల అన్నదాన ప్రసాద వితరణ మహోత్సవం నిర్వహించడం జరిగింది. అన్న ప్రసాదం వితరణ దాతగా ఎక్స్ ఎంపిటిసి సభ్యురాలు పెద్దపట్లోల శ్రావణి దేవేందర్ రెడ్డి నిలిచారు. అదేవిధంగా ఈ జాతర మహోత్సవంలో పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొని శివపార్వతుల కృపకు పాత్రులయ్యారు. మన ఊరు ఎప్పుడు పాడి పంటలతో చల్లగా ఉండాలని, అందరూ ప్రజలు సంతోషాలతో, ఊరు ఎప్పుడు కళకళలాడుతూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు బోర్లం గ్రామం తరుపున అన్న ప్రసాద మహోత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహించడంజరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ సద్గురు సోమలింగ శివాచార్య మహారాజ్ మఠాధిపతి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల దేవేందర్ రెడ్డి(ఉద్యమ ఫోరం బాన్సువాడ డివిజన్ ప్రధాన సలహాదారు లు) శ్రీధర్ పూజారి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోబురు జనార్ధన్ రెడ్డి, సునుగురు పెద్ద బసవయ్య, పుట్టి శేఖర్, గుజ్జరి రంజిత్ కుమార్ , గొబ్బూరు సాయి రెడ్డి ,వడ్ల వెంకటేశం మంద శ్రీనివాస్ ,నాగభూషణం, వడ్ల లక్ష్మణ్ వడ్ల సాయిరాం, దారం బసవరాజ్ , గాదే రమేష్, సంగ్యం బసవ రెడ్డి, పురుషోత్తంరెడ్డి, ఇట్టి రెడ్డిరెడ్డి విట్టల్ రెడ్డి , మంద పోచయ్య పాల్గొన్నారు.

# బాన్సువాడ ప్రభుత్వాసుపత్రిలో ఏం జరుగుతుంది!




## వైద్యులు, సిబ్బంది వలన మధ్యతరగతి రోగులకు అత్యవసర వైద్య సేవలకు సరిగా అందని వైద్యం

## అత్యాధునిక పరికరాలు ఉన్నా ఫలితం శూన్యమేన

టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ

బాన్సువాడ ఏరియా ఆసుపత్రి తో పాటు, మాతా, శిశు ఆసుపత్రిలో పేద మధ్యతరగతి ప్రజలకు సరైన వైద్యం అందడం లేదని ఆరోపణలు ఉన్నాయి. బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అందడం లేదని తెలుస్తుంది. ఆసుపత్రి పై ఎంతో నమ్మకంతో వస్తున్న ప్రజలకు సరైన వైద్యం అందకపోవడంతో ఆస్పత్రికి వచ్చి నిరాశగా వెను తిరుగుతున్నారు. దిక్కుతోచగా వైద్యం అందక ప్రైవేట్ ఆస్పత్రిలను ఆశ్రయిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోట్లాది రూపాయలతో ఆసుపత్రి నిర్మించిన అత్యధిక పరికరాలు ఉన్న ఫలితం శూన్యమేన్నని పలువురు మేధావులు అభిప్రాయపడుతున్నారు.

### పేరు గొప్ప... ఊరు దిబ్బ

బాన్సువాడ నియోజకవర్గ ప్రజలతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన ప్రజలు ఎంతో ఆశతో పెద్ద ఆసుపత్రి అయిన బాన్సువాడకు వస్తే పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా మారిందని, వైద్యం అందకపోవడంతో నానా అవస్థలు పడుతున్నామని ఆరోపిస్తున్నారు. మాతా, శిశు ఆసుపత్రిలో మొదటి డెలివరీ కోసం వచ్చిన వారికి పైపై వైద్యం చేయించి ఏదో భయభ్రాంతులకు గురిచేసి నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్నారని, నిజామాబాద్ ఆసుపత్రిలో సులువుగా ప్రసవం అవుతున్న ఇక్కడ మాత్రం ఎలాంటి రిస్క్ తీసుకోవడానికి వైద్యులు, సిబ్బంది ప్రయత్నించడం లేదని దీంతో వారిపై పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

### పై పై చికిత్సలు నిజామాబాద్ కు రిఫర్

గత కొన్ని రోజుల నుండి జ్వరం, విరోచనాలు అవసరంలేని కేసులను కూడా నిజామాబాద్ తరలిస్తున్నట్టుగా కుటుంబీకులు ఆరోపిస్తుండగా, కోట్లు వెచ్చించి నిర్మించిన ఆస్పత్రి పైపై వైద్యానికేనా.అత్యాధునిక పరికరాలు వైద్యులు సిబ్బంది ఉన్న ఆసుపత్రి పైపై వైద్యానికేనా అంటూ పలువూరు ఆరోపిస్తున్నారు. ఏదైనా అత్యవసరం ఉంటే వైద్యులు ఎలాంటి రిస్క్ తీసుకోవడం లేదని రిఫర్ చేసి చేతులెత్తిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. దాదాపుగా ఈ నెలలోనే వందల కేసులు రిఫర్ చేసినట్టుగా ప్రజలు ఆరోపిస్తున్నారు. అంబులెన్స్ లు నిజామాబాద్, బాన్సువాడ తిరిగేసరికి గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు అంబులెన్స్ సౌకర్యం లభించడం లేదని ప్రజలు వాపోతున్నారు.

### పూర్తిస్థాయిలో విచారణ చేపడితే అసలు వాస్తవాలు బహిర్గతం

ఉన్నత అధికారులు కాస్త పట్టించుకోవాలని ప్రజలు వేడుకుంటున్నారు. బాన్స్వాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి తో పాటు మాతా శిశు సంరక్షణ ఆస్పత్రి సైతం ఎన్నో కేసులు నిజామాబాద్ మరియు కామారెడ్డి పంపిస్తున్నారని కొన్నేళ్లుగా ఆసుపత్రులలో జరుగుతున్న సంఘటనలపై పూర్తిస్తాయి విచారణ చేపడితే అసలు వాస్తవాలు వెలుగులోకి వస్తాయని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఉదయం పూట వచ్చే అత్యవసర సేవల కొరకు గంటల తరబడి వెయిట్ చేయిస్తున్నారని ఆస్పత్రి సిబ్బంది ఏమి పట్టనట్టుగా ఉంటున్నారని పలువురు వ్యక్తం చేశారు.

### రోగులతో వచ్చిన వారికే పనులు

ఆస్పత్రిలో సరైన సిబ్బంది లేకపోవడంతో రోగులతో తోడుగా వచ్చిన వారే పనులు చేస్తున్నారు. ఈ ఆసుపత్రిలో రోగులకు తరలించే స్టెక్చర్ తో పాటు పలు పనులను రోగితో తోడుగా వచ్చిన వారు చేస్తుండడంతో పలువురు ఆశ్చర్యంగా చూస్తున్నారు. పూర్తిస్థాయిలో సంబంధిత ఉన్నతాధికారులు ప్రత్యేక టీం ద్వారా విచారణ చేపడితే అసలు వాస్తవాలు బహిర్గతం కానున్నాయి. అందుబాటులో ఉండని పేషంట్ కేర్ సభ్యులు.

### సెక్యూరిటీ సిబ్బంది

ప్రభుత్వ ఆసుపత్రినందు పార్కింగ్ ఎక్కువ అయినట్టు, సెక్యూరిటీ వాళ్ళు ఉండడం లేదని, ఏదైనా కేసు వస్తే పేషెంట్ కేర్ వాళ్లు కూడా ఉండడం లేదని అసలు ఇష్టానుసారంగా ఉందని, ఉన్నత అధికారులు ఇప్పటికైనా పట్టించుకోవాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు పోచారంని సన్మానించిన మాజీ ఏఎంసీ



చైర్మన్ నెర్రె నర్సింలు, బోర్లం గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ సలహాదారులుగా (కేబినెట్ హోదా కలిపిస్తూ ) ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి నియామకం.అయిన సందర్భంగా ఆయనను శనివారం బాన్సువాడలోని స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాల్వతో పూల బొకే ఇచ్చి సన్మానం చేసిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నేర్రే నర్సింలు ఆధ్వర్యంలో కలసి హార్థిక శుభాకాంక్షలు తెలిపిన బోర్లం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు. ఈ కార్యక్రమం లో బోర్లం రెడ్డి సంగం అధ్యక్షులు పట్లోళ్ల పర్వం రెడ్డి, పార్టీ మాజీ అధ్యక్షులు గోపన్ పల్లిసాయిలు, మాజీ ఉపసర్పంచ్ మంద శ్రీనివాస్, బోర్లం గ్రామ నాయకులుసయ్యద్ జలీల్ ,మన్నె చిన్న సాయిలు, మమ్మాయి కాశీరం,మన్నె భూషణ్, కాపర్తి భరత్ ,బేగరి డా..సాయిలు,పూజం జీవన్, సయ్యద్ అమీన్, సయ్యద్ సులేమాన్, బేగరి కొత్తపల్లి సాయిలు, తదితరులు, పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన పోచారం శ్రీనివాస్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్తు-బాన్సువాడ

బాన్సువాడ పట్టణంలో రూ.37.50 కోట్లతో నూతనంగా నిర్మించే 100 పడకల ఏరియా ఆసుపత్రి నూతన భవనానికి శనివారం భూమి పూజ చేసిన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, హాస్పిటల్ సూపరింటెండెండా.విజయలక్ష్మి,మాజీ సూపరింటెండెంట్ డా. శ్రీనివాస్ ప్రసాద్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు పోచారంని సన్మానించిన చందూరు గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి ని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖసలహాదారులు గానియమించినందుకు చందూర్ మండల కేంద్రమైన చందూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా శనివారం ఆయన స్వగృహానికి తరలివచ్చి పూల మాల, జ్ఞాపికా,శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చందూర్ గ్రామ సొసైటీ అధ్యక్షులు ప్యారం అశోక్ యాదవ్, పిఎసిఎస్ డైరెక్టర్ రుక్మిణీ రాం రెడ్డి ఎంపీపీ శేషు గారి లావణ్య రాం రెడ్డి, గొర్తి వెంకటేశ్వరావు, వడ్ల గంగాధర్, నర్సాగౌడు, వై .సాయిలు, ఎం. రాజిరెడ్డి, వై. లక్ష్మన్, వారల జయరాం ,ఎంపీటీసీ చిన్న సాయిలు, రమేష్, ముజ్జ, తబ్రెస్, నవీన్ , తదితరులు, పాల్గొన్నారు.

## శ్రమదానం చేసిన యువకులు




టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ నియోజకవర్గం పోతంగల్ మండలంలోని జలపల్లి కోటగిరి రోడ్డుపై పెద్ద కాలువ వద్ద దాదాపు మూడు ఫీట్ల మేర గుంత ఏర్పడి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ విషయం గమనించిన జల్లపల్లి గ్రామ యువకులు శనివారం శ్రమదానం చేసి గుంతను పూడ్చారు. రోడ్డుకు ఇరువైపులా దరికి అడ్డంగా పెరిగిన చెట్లను కత్తిరించి శుభ్రం చేశారు. యువకుల శ్రమదానం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎంఎ హకీం, గ్రామస్తులు, యువకులు, తదితరులు, పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

మండల పరిధిలోని చిన్న మండవ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సిఫార్సుతో మంజూరైన చెక్కులను చిన్నమండవ గ్రామానికి చెందిన మోర్ల బాబు 60,000 ఆత్మకూరి భాను 28,500 లబ్ధిదారులకు కాంగ్రెస్ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. కార్యక్ర మంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పర్చగాని వెంకట రాములు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రిమినల్ చట్టాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ

బాన్సువాడ పట్టణంలోని సాయికీర్తి జూనియర్ కళాశాలలో శనివారం సమాచార హక్కుచట్టం 2005 , ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు క్రిమినల్ చట్టాల గురించి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ సదస్సుకు కళాశాల ప్రిన్సిపల్ గంగరాజు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ మాజీ న్యాయమూర్తి ఏం.ఏ. సలీం హాజరైనారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు క్రిమినల్ కొత్త చట్టాల గురించి విద్యార్థినిలకు అవగాహన కల్పించారు.అలాగే బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జ్ వడ్ల శివరాం, శ్రీను, సమాచార హక్కు చట్టం 2005 గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గంగరాజు, అధ్యాపక బృందం , విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

## పిఆర్టియు జిల్లా ఆధ్వర్యంలో అంబటికీ ఘన సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్యను పిఆర్టియు జిల్లా ఆధ్వర్యంలో పూలదండలు వేసి శాలువాతో ఘనంగా సన్మానం చేసినారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కట్ట శేఖర్ , రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి , చింతకాని మాజీ అధ్యక్షులు రమణారావు, రహీముద్దీన్, మండల ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, కృష్ణారావు, సురేష్ కుమార్, వెంకన్న ,నోబెల్ తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు మండల క్యాంపెయిన్

టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని



చింతకాని మండల క్యాం పెయిన్ లో భాగంగా బస్వాపురం,అనంతసాగర్, నామవరం, తిరుమలాపురం, తిమ్మినేనిపాలెం, సీతంపేట చిన్న మండవ,నాగులవంచ, రైల్వే కాలనీ, పాతర్లపాడు పాల్గొనడం జరిగింది. క్యాంపెయినింగ్‌లో జిల్లా ఉపాధ్యక్షులు కట్ట శేఖర్ , రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి , చింతకాని మాజీ అధ్యక్షులు రమణారావు, రహీముద్దీన్, మండల ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, కృష్ణారావు, సురేష్ కుమార్, వెంకన్న ,నోబెల్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు సౌకర్యం లేని కోయపోష గూడెం



అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు అరచేతుల్లోనే

బురదలో నాట్లు వేసి నిరసన

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

జిల్లాలోని దండేపల్లి మండలం మాకులపేట గ్రామపంచాయతీ పరిధిలోని ఆదివాసి గూడెం అయిన కోయపోష గూడెం కు రోడ్డు సౌకర్యం లేక ఆదివాసీలు తీవ్రమైనటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి తెలిపారు. శనివారం ఆయన గ్రామాన్ని సందర్శించి, గ్రామస్తులైన ఆదివాసీ లతో కలిసి బురదలో నాట్లు వేసి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మెయిన్ రోడ్డు నుంచి గూడెం వరకు వెళ్లే మట్టి దారి ఏ చిన్న వర్షం పడ్డ బురద గుంతలతో ఉంటుందని, దీంతో గూడెం ప్రజలకు అత్యవసర పరిస్థితులు ఏర్పాడ్డ,లేదా వైద్య అవసరాలు ఏర్పడితే ఎటు వెళ్లలేని దుస్థితిలో ఆదివాసులున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా, ఈ గూడెం ఏర్పాడి 100 సంవత్సరాలు దాటిపోయిన నేటికీ కనీసం రోడ్డు సౌకర్యం లేకపోవడం శోచనీయమని తెలిపారు. ఆ మట్టి దారి పైన ఆధారపడి వందలాది మంది రైతులు వ్యవసాయం చేస్తున్నారని, వ్యవసాయ అవసరాలకోసం వచ్చే ఎడ్ల బండ్లు,వాహనాలతో ఆ దారిపై నడవలేని పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా ఆదివాసీల జీవితాల్లో మార్పు రావడం లేదనడానికి ఈ రోడ్డె నిదర్శనమని తెలిపారు. వెంటనే సౌకర్యార్థం కోయపోష గూడెం గ్రామానికి సీసీ రోడ్డు లేదా తారు రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తక్షణమే బురద గుంటలను పూడ్చివేయాలన్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిదులు, అధికారులు ఆదివాసీల గోడు వినాలని, వారి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కనికరపు అశోక్, రజక సంఘం జిల్లా కార్యదర్శి పాయిరాల రాములు, నాయకులు ఎల్లయ్య, రమేష్,వెంకటేష్ ,పోషన్న, సునీత, చిన్నారి,మహేశ్వరి, శ్యామల,సుజాత, ఆదివాసీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్లో ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి



తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయుల ఐకాస చైర్మన్, టిఎన్జీవో కేంద్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయుల ఐకాసా చైర్మన్, టిఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీష్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లాకు విచ్చేసిన ఆయన జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని టిఎన్జీవో భవన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముందుగా ప్రతి నెల 1న జీతాలు చెల్లిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్లో ఉన్న నాలుగు డిఎ లను వెంటనే ప్రకటించాలని కోరారు. అదే విధంగా సిపిఎస్ ను తొలగించి, పాత పెన్షన్ విధానమైన ఓపిఎస్ ను అమలు చేయాలన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇవ్వవలసిన పిఆర్సి ని ఆమోదయోగ్యమైన శాతంతో వెంటనే ఇవ్వాలని, పెండింగ్ బిల్లును వెంటనే చెల్లించాలని కోరారు. జిఓ నెంబర్ 317 వలన నష్టపోయిన ఉద్యోగులను, వారి స్థానిక జిల్లాలకు పంపాలన్నారు. సెప్టెంబర్ 1న అన్ని జిల్లా, మండల కేంద్రాలలో ఉద్యోగ ఉపాధ్యాయులు అందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి, విద్రోహ దినం పాటించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఇటీవల జరిగిన బదిలీలలో మిగిలిపోయిన స్పౌస్, ఇతర ఉద్యోగులకు బదిలీలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి, పిఆర్టియు టిఎస్ జిల్లా అధ్యక్షుడు తిరుమల రెడ్డి ఇన్నారెడ్డి, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త-కోదాడ మోతె

శనివారం మండల పరిధిలోని రావి పహాడ్ గ్రామం లోని ప్రాథమిక పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులతో గోపికలు గా శ్రీ కృష్ణుడు వేషధారణ తో అనందాలతో ఉట్టి కొట్టించి సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోధ్యాయు లు నాయకపు పరమేశ్, ఉపాధ్యాయు లు పాపిరెడ్డి, నరసింహారెడ్డి, నాగరాజు విద్యార్థులు పాల్గొన్నారు.

## దివ్యాంగ మహిళా ఉద్యోగినిపై కక్ష సాదింపు

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ సీడీపీఓ కార్యాలయంలో వింత

అప్పుడు పోస్టింగ్ ఇచ్చి డిప్యూటేషన్ పంపారు

ప్రస్తుతం ఖాళీగా ఉన్న స్థానంలో పోస్టింగ్ ఇవ్వడం లేదు

ప్రస్తుత స్థానంలో ప్రమోషన్ వచ్చి మరిపెడ బదిలీ అయిన

ఆమెకే మళ్లి పట్టం కట్టే ప్రయత్నం

రాజకీయ కీ నీడల్లో సీడీపీఓ పోస్ట్...ఇబ్బందులు పడుతున్న క్రింద సిబ్బంది



టైమ్స్ ఆఫ్ వార్త-మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మహబూబాబాద్ జిల్లా లోని డోర్నకల్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ పోస్టు రాజకీయ నాయకుల చేతుల్లో ఆట బొమ్మగా తయారు అయింది. డోర్నకల్ సీడీపీఓ పోస్ట్ ఖాళీగా ఉన్నప్పుడు డి. లక్ష్మి అనే దివ్యంగురాలు అయిన మహిళా అధికారిని ప్రభుత్వం నియమించింది. మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ఆమె పోస్టింగ్ ను నిలిపివేసి బదిలీపై వచ్చిన లక్ష్మి కన్న జూనియర్ ను సీడీపీఓగా నియమించింది. జిల్లా అధికారులు మాత్రం పోస్ట్ అక్కడ ఉంచి డిప్యూటీషన్ ఇచ్చి జిల్లా కార్యాలయంలో ఉంచారు. ప్రస్తుతం అక్కడ ఇంచార్జిగా కొనసాగిన ఎల్లమ్మకు ప్రస్తుతం ప్రమోషన్ వచ్చి మరిపెడ ప్రాజెక్టు కి బదిలీ అయింది. అయినప్పటికీ డోర్నకల్ సీడీపీఓగానే ఉంటానని మంకు పట్టు పడుతుంది. నిన్న జిల్లా అధికారులు డిప్యూటీషన్ రద్దు చేసి డోర్నకల్ సీడీపీఓగా నియమించినప్పటికి, గత సీడీపీఓకు మాత్రం డోర్నకల్ పోస్టు కావాలంటూ అధికార పార్టీ నేతల చుట్టూ తిరుగుతూ స్థానిక ఎమ్మెల్యేను ప్రసన్నం చేసుకునే పనిలో ఉన్నట్లు తెలిసింది. ఈ స్వతంత్ర దినోత్సవం రోజున ప్రతిభ పురస్కారం అందుకున్న ఒక దివ్యంగురలైన మహిళా ఉద్యోగిని మహిళా శిశు, దివ్యంగ శాఖనే ఈ వింత పోకడలకు కేరఫ్ అడ్రెస్ అవుతుంది. సాదారణంగా ఉద్యోగుల ఇష్టం మేరకు డిప్యుటేషన్ ఇవ్వటం జరుగుతుంది కాని ఆ అవకాశం కూడా ఈ ఉద్యోగినికి ఇవ్వలేదు. ఇప్పుడు అవకాశం ఉన్న ఆ పోస్టు దక్కకుండా మల్లి రాజకీయాలు మొదలు పెట్టారు. ఈ సంవత్సరం జూలై 31 వ తేదికి సాదారణ బదిలీలు చేపట్టిన ప్రభుత్వం ఆగస్టు ఒకటవ తేది నుండి డోర్నకల్ ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ కు సిడిపిఓలేరు.%ణ%.లక్ష్మి తన డిప్యుటేషన్ రద్దు చేసి తిరిగి తనను తన రెగ్యులర్ స్థానం అయిన డోర్నకల్ ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ కు సిడిపిఓ గా పంపాలని ఈ నెల మొదటి వారం లో డైరెక్ట్రేట్ లో అప్పీలు చేసుకోవటం జరిగినది కాని ఇప్పటి వరకు నిర్ణయం తీసుకోకపోవటం వల్ల తెలంగాణ ప్రభుత్వంలో దివ్యాంగ ఉద్యోగుల పట్ల ఉన్నతాధికారుల చిత్తశుద్ధి స్పష్టంగా కనిపిస్తుంది.

## బదిలీపై వెళ్తున్న అధికారికి సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

సింగరేణి ఏరియాలోని కేకే ఓసిపి ప్రాజెక్ట్ అధికారిగా విధులు నిర్వహించి, బదిలీపై వెళ్తున్న కేకే ఓసిపి ప్రాజెక్ట్ అధికారి రమేష్ ను శనివారం ఏరియా జిఎం కార్యాలయంలో ఏరియా సింగరేణి అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రమేష్ ను ఏరియా ఇంచార్జ్ జిఎం రాజేశ్వర్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. అనంతరం ఇంచార్జ్ జిఎం రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ఏరియాలో రమేష్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యర్థాల నిర్వహణ పై అవగాహన



టైమ్స్ ఆఫ్ వార్త-మోతె

కోదాడ మోతె శనివారం మండల కేంద్రంలో జిల్లా పరిష్యత్ ఉన్నత పాఠశాల ఆవరణ లో బి ఎస్సీ అగ్రికల్చర్ డిగ్రీ చదువుతున్న విద్యార్థులు గ్రామీణ కృషి అనుభవం కార్యక్రమం లో భాగంగా పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు చెప్పారు ఉత్పత్తి చేయబడిన వివిధ రకాల వ్యర్థాలను రి సైక్లింగ్ చేసే పద్ధతులను ప్రయోజనాలు తెలియజేశారు ఈ కార్యక్రమం లో హన రేచల్.అంజలి.ఈషా.శ్వేత .స్నేహ సుస్మిత ఉపాద్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## తప్పిదాలు సవరించుకుంటే రుణమాఫీ



టైమ్స్ ఆఫ్ వార్త-మోతె

కోదాడ మోతె రైతులు చిన్న చిన్న తప్పిదాలు సవరించుకుంటే ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ అవుతుందని మండల వ్యవసాయ అధికారి బైరెడ్డి అరుణ అన్నారు శనివారం మండల రైతు వేదికలో మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు రెండు లక్షల లోపు రుణమాఫీ చేస్తున్నదని ,అప్పు ఉన్న రైతులకు ఇప్పటి వరకు రుణమాఫీ కానీ రైతులు తమ ఆధార్ కార్డు లో పేర్లు బ్యాంక్ లో ఒకే విధంగా ఉండాలని రేషన్ కార్డు మరియు ఆధార్ కార్డు పట్టా దారు పాస్ పుస్తకం లో ఒకే విధంగా ఉండాలని తెలిపారు కొంత మంది రైతులు చనిపోయిన కుటుంబాలకు చెందిన రుణమాఫీ జరగలేదని పిర్యాదులు చేస్తున్నారని తెలిపారు రక రకాల కారణాలతో రుణమాఫీ కావడం లేదని చెప్పారు ప్రతి ఒక్కరు తప్పులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఏ మైన సమస్యలు ఉంటే మండల రైతు వేదికలో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు నివృత్తి చేస్తారని చెప్పారు ఈ కార్యక్రమం లో ఏఇఓలు ,జి ప్రియాంక .షేక్ రేస్మా వినోద్ రైతులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో శనివారం శ్రీ కృష్ణా జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషధారణలతో వీక్షకులను విశేషంగా అలరించారు. అనంతరం విద్యార్థులు ఉట్టి కొట్టే కార్యక్రమం,కోలాటంతో నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఏ నవీన్ కుమార్ మాట్లాడుతూ,పిల్లలు శ్రీ కృష్ణ, గోపికల వేషధారణలో నృత్యాలు చేసి, ఆటపాటలతో గడపడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రతి ఒక్క పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేయాలని, ప్రతి పండుగను పాఠశాలలో ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం డైరెక్టర్ శ్రీవిద్య, చైర్మన్ మల్లంపల్లి శ్రీధర్, ఏజిఎం కే రాజు, డీన్ ఇలియాజ్, సి బ్యాచ్ ఇంచార్జ్ ఎర్ర సంపత్, ప్రైమరీ ఇంచార్జ్ సునీత, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పండుగల విశిష్టత తెలిపేందుకే వేడుకల నిర్వహణ



గ్రీన్ వుడ్ పాఠశాల ప్రిన్సిపల్ చంద్రమోహన్

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

ప్రతి ఒక్క పండుగ విశిష్టత విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయాలనే ప్రతి పండుగలను పాఠశాలలో ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని గ్రీన్ వుడ్ పాఠశాల ప్రిన్సిపల్ చంద్రమోహన్ తెలిపారు. మండలంలోని గ్రీన్ వుడ్ పాఠశాలలో శనివారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషధారణలతో వీక్షకులను విశేషంగా అలరించారు. అనంతరం విద్యార్థులు ఉట్టి కొట్టే కార్యక్రమం,సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రమోహన్ మాట్లాడుతూ,పిల్లలు శ్రీ కృష్ణ, గోపికల వేషధారణలో నృత్యాలు చేసి, ఆటపాటలతో గడపడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈసందర్భంగా వీరిని పాఠశాల డైరెక్టర్ భరద్వాజ నాయుడు, ఏజిఎం పవన్ కుమార్ లు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ తిరుపతి, ఏఓ కుద్దూస్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రయ్య, రాధమ్మ కుటుంబాలను పరామర్శించిన బండి సదానందం యాదవ్



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

పట్టణం మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రగుంటపల్లి గ్రామానికి చెందిన యాదవ సంఘం సీనియర్ నాయకుడు అల్లంలా చంద్రయ్య యాదవ్ కుటుంబాన్ని శనివారం కాంగ్రెస్ నేత, అఖిలభారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు బండి సదానందం యాదవ్ పరామర్శించారు. ఈ సందర్భంగా చంద్రయ్య చిత్రపటానికి నివాళులర్పించి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని వేడుకున్నారు. అనంతరం చంద్రయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా నార్లాపూర్ గ్రామంలో ఇటీవల మరణించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, నాయక్ పోడు సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి పెద్ది రాజన్న అత్త, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు బొలిశెట్టి రాధమ్మ కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి మహిళ కళాశాలలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

పట్టణంలోని సింగరేణి మహిళా జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాలలో శనివారం ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కళాశాల విద్యార్థినిలు శ్రీకృష్ణ, గోపికల వేష ధారణలు ధరించి, ఎంతో ఉత్సాహంగా ఆటపాటలతో ఉల్లాసంగా వేడుకలు నిర్వహించారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమం సైతం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కళాశాలల కరస్పాండెంట్ హీరలాల్ ఉపాధ్యాయ మాట్లాడుతూ, కళాశాలలో విద్యార్థినిలు ఏ పండుగలకు సంబంధించిన కార్యక్రమాలు ఉత్సాహంగా నిర్వహించుకోవచ్చునని, వాటికి కళాశాల నుండి పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపల్ లు సుష్మా , రాజేష్, కళాశాలల అధ్యాపక బృందం, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (25-08-24)MAA_times of varha main (13-2).qxd 8/25/2024 6:07 AM Page 6






టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

ఆదివారం,
25-08-2024




## ఘనంగా గాయత్రి హైస్కూల్లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - వలిగొండ

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని గాయత్రి హైస్కూల్లో ఈరోజు ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు శ్రీమతి అనురాధ మేడం ఆధ్వర్యంలో నిర్వహించినారు. ఉపాధ్యాయ సిబ్బంది మాట్లాడుతూ ముఖ్యమైన హిందూ పండుగల్లో ఒకటి. శ్రీకృష్ణుడిని విష్ణుమూర్తి 8వ అవతారంగా శ్రీకృష్ణుడి జన్మదినాన్నే కృష్ణాష్టమిగా జరుపుకుంటాం. శ్రీకృష్ణుడు సుమారు 5వేల సంవత్సరాల క్రితం మధురలో జన్మించాడు. విష్ణుమూర్తి 8వ అవతారంగా కన్నయ్య జననం జరిగింది. అలాగే దేవకీ మాతకు అష్టమ సంతానంగా శ్రీకృష్ణుడు జన్మించాడు. ఈ పండుగలో అత్యంత ముఖ్యమైన అంశం దహీ హండి. అంటే ఉట్టి కొట్టడం. ఒక పిరమిడ్‌ను ఏర్పాటు చేసి పెరుగుతో నింపిన కుండను దానిలో పెట్టి పగులకొడతారు. దీనినే దహీ హండి అంటారు. శ్రీకృష్ణుడు జన్మించిన సమయం నుంచి కృష్ణ జయంతిని అర్ధరాత్రి వరకూ జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో పనుమటీ మురళీధర్ రెడ్డి .కొంత బిక్షపతి .పాలకూర్ల వెంకటేశం .బీమిడి కవిత రెడ్డి .గుండ్ల రమ .మరియు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమం 26న రద్దు

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్



మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఈనెల 26 తారీకున మెదక్ కలెక్టరేట్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు తెలిపారు తిరిగి మళ్లీ వచ్చేవారం నుండి ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

## మెదక్ రహదారిపై విద్యార్థుల ధర్నా..

### భాగ్యలక్ష్మి డిప్యూటేషన్ చేయడంతో ఇబ్బందులు



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

ఉమ్మడి మెదక్ జిల్లాలో భూంపల్లి మండలం అక్బర్ పేట,చిట్టాపూర్ గ్రామస్తులు,అందరు విద్యార్థులతో కలిసి మెదక్ రోడ్డు చౌరస్తాపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాలకు బదిలీపై వచ్చిన ఉపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి డిప్యూటేషన్ చేయడంతో విద్యార్థులకు ఇబ్బందులు కలుగుతున్నాయని అటు విద్యార్థులుగ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు, మాజీ సర్పంచ్ రాజయ్య ఆధ్వర్యంలో మెదక్ సిద్దిపేట రహదారిపై నిరాశన వ్యక్తం చేస్తూ భాగ్యలక్ష్మి డిప్యూటేషన్ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు

## అర్ధరాత్రి పాము కాటుతో బాలిక మృతి



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం బజరంగపేట గ్రామపంచాయతీ పరిధిలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన వైష్ణవి వయసు 12 సంవత్సరాలు ఇంట్లో నిద్రిస్తున్న క్రమంలో అర్ధరాత్రి పాము కాటు వేయడంతో అవస్థకు గురైంది.అది గమనించిన కుటుంబ సభ్యులు హాస్పిటల్ కి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ సంఘటనతో గ్రామంలో విషాదఛాయలు అమలు కున్నాయి.

## మతి స్థిమితం లేని వ్యక్తి ఆరు నెలల తర్వాత ఇంటికి

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్



మెదక్ జిల్లా తూప్రాన్ మండలానికి చెందిన వ్యక్తి మతి స్థిమితం లేక దారి తప్పిన మానసిక దివ్యాంగుడు ఎట్టకేలకు తల్లిదం డ్రుల చెంతకు చేరాడు. ఎస్ఐ శివానందం కథనం మేరకు.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణానికి చెందిన మెరుగు గాడ్సన్ జాషువా మొదటి కుమారుడు బ్లెస్సెన్ రాజు (20) మతిస్థిమితం లేని మానసిక దివ్యాంగుడు. 2024 జనవరిలో హైదరాబాద్‌లోని గాంధీనగర్‌లో నివాసం ఉంటున్న పెద్ద నాన్న సెల్వ రాజు వద్దకు వచ్చాడు. అదే నెల చివరి వారంలో తప్పిపోయాడు. కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిబ్రవరి 2వ తేదీన మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలో పోలీసులకు దొరికాడు. వారు శివ్వంపేట మండలంలోని బేతాని ఆశ్రమంలో అప్పగించగా అక్కడే ఉంటున్నాడు. జూలైలో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్, మెదక్ పోలీసులు 'దర్పనేప'లో వివరాలు నమోదు చేశామన్నారు. అందులో భాగంగా తల్లిదండ్రులను గుర్తించి వారికి సమాచారం అందించామని ఎస్ఐ తెలిపారు. ఆరు నెలల తర్వాత కుమారుడు దొరకడంతో తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

# శ్రీ కృష్ణ జన్మాష్టమి వేషధారణలో చిన్నారులు

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి నిజాంపేట్



మెదక్ జిల్లా నిజాంపేట మండలం చల్మెడ గ్రామంలో గల రిషి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఈరోజు ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు చిన్నారులతో కలిపి జరిపారు ఈ సందర్భంగా స్కూల్ యజమాన్యం మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. హిందూ పంచాంగం ప్రకారం, ప్రతి ఏడాది శ్రావణ మాసంలో క్రిష్ణ పక్షంలో వచ్చే అష్టమి తిథి నాడు శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను జరుపుకుంటారు. ఈ పవిత్రమైన రోజున ప్రపంచ వ్యాప్తంగా జన్మాష్టమి లేదా గోకులాష్టమి వేడుకలను ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారు. వేణు మాధవుడు లోకానికి గురువు. గీతను బోధించి లోకంలో ఉండే ప్రతి ఒక్కరికీ దారి చూపాడు. చిన్నతనంలో కన్నయ్య అల్లరి పిల్లాడుగా.. తన చిలిపి చేష్టలతో జీవిత పరమార్థాన్ని వివరించాడు. వెన్న దొంగగా మారి గోపికలతో పాటు అందరి మనసులను దోచుకున్నాడు. గోప బాలకుడిగా, సోదరునిగా, అసుర సంహారిగా, ధర్మ సంరక్షకుడిగా ఎన్నో పాత్రలు పోషించాడు. కన్నయ్య ఎన్ని పాత్రలు పోషించినా అంతా లోక కళ్యాణం కోసమే. అందుకే కన్నయ్యను అందరు బాగా ఇష్టపడతారు. అందుకే కృష్ణాష్టమి వస్తోందంటే చాలు.. దేశవ్యాప్తంగా సందడి నెలకొంటుంది. ఈ పవిత్రమైన రోజున చిన్నారులను కన్నయ్య రూపంలో అలంకరించి పూజిస్తారు. ఈ వ్రతాన్ని ఆచరించిన వారికి కోరిన కోరికలన్నీ నెరవేరుతాయని నమ్ముతారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది కృష్ణాష్టమి ఆగస్టు 26వ తేదీ సోమవారం నాడు వచ్చింది. ఈ సందర్భంగా కృష్ణుడి గురించి.. కృష్ణాష్టమి విశిష్టత గురించి ఇప్పుడు తెలుసుకుందాం..

### కన్నయ్య జన్మ రహస్యం..

భాగవతం ప్రకారం.. పరమ రాక్షసుడైన కంసుడి చెల్లెలు దేవకి. తనకి ఆమె అంటే ఎంతో ప్రేమ. తనకు వసుదేవుడితో వివాహం జరిపించి అత్తారింటికి పంపే సమయంలో ఆకాశవాణి తన చెల్లెలి కడుపులో ఎనిమిదో సంతానంగా పుట్టే కుమారుడు కంసుడిని అంతమొందిస్తాడని చెబుతుంది. దీంతో ఆగ్రహానికి గురైన కంసుడు తన చెల్లెలు దేవకి, బావ వసుదేవులను కర్మాగారంలో బంధిస్తాడు. వారికి పుట్టిన బిడ్డలను పురిట్లోనే చంపేస్తుంటాడు.

### విష్ణుమూర్తి ప్రత్యక్షమై..

అదే సమయంలో ఆ చిన్నారి శ్రీ విష్ణుమూర్తిగా ప్రత్యక్షమై ఏం చేయాలో వివరిస్తాడు. వెంటనే వసుదేవుని సంకెళ్లు తెగి పోతాయి. కారాగారం తలుపులు తెరచుకుంటాయి. సైనికులు సొమ్మసిల్లి పడిపోతారు. ఆ బాల కృష్ణుడిని వసుదేవుడు బుట్టలో నిద్రపుచ్చి రేపల్లెకు బయలుదేరుతాడు. అప్పుడు దారిలో కుండపోతగా వర్షం కురుస్తుంది. కన్నయ్యపై వర్షపు చినుకులు పడకుండా ఆదిశేషుడు పడగలా మారి గొడుగు పడతాడు. ఆ తర్వాత వసుదేవుడు యమునా నది దాటు కుంటూ వెళ్లి రేపల్లె చేరుకుంటాడు. అక్కడ యాదవ రాజైన నందుని భార్య యశోద ఆడపిల్లకు జన్మనిస్తుంది. అది గమనించిన వసుదేవుడు కన్నయ్యను యశోద పక్కన పడుకోబెట్టి.. ఆడపిల్లను తన చేతుల్లోకి తీసుకుని అక్కడి నుంచి తిరిగి కారాగారానికి తీసుకెళ్తాడు. అప్పుడు తన సంకెళ్లు వాటికవే పడతాయి. భటులు మేల్కొంటారు. పసిబిడ్డ ఏడుపులు విని కంసుని సమాచారం చేరవేస్తారు.

### గోకులాష్టమి..

ఆకాశవాణి చెప్పిన ప్రకారం మగ బిడ్డ పుట్టాలి. ఆడపిల్ల పుట్టిందని.. తన వల్ల కంసుడికి ఎలాంటి ప్రమాదం ఉండదని



దేవకి ఎంత బతిమాలినా కంసుడు పట్టించుకోకుండా చంపడానికి ప్రయత్నిస్తాడు. అప్పుడే ఆ పాప యోగ మాయగా మారి.. కంసుడికి దొరక్కుండా పైకి ఎగసి "నిన్ను చంపేవాడు పుట్టాడు.. రేపల్లెలో పెరుగుతున్నాడని చెప్పి మాయమవుతుంది. మరోవైపు రేపల్లెలో నందుడి ఇంట మగ బిడ్డ జన్మించడంతో రేపల్లెలో పెద్ద ఉత్సవం జరిపిస్తారు. అదే గోకులాష్టమిగా ప్రసిద్ధికెక్కింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్, ఏ భాస్కర్ రెడ్డి, కరస్పాండెంట్ బి. స్వామి, స్కూల్ టీచర్స్, ఏ సంధ్య,బి స్వప్న, ఎం భాగ్యలక్ష్మి, యు, స్వప్న.ఏ రజిత, టీ. లావణ్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ముందస్తుగా శ్రీకృష్ణాష్టమి వేడుక

## మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వెంపటి

### మన దేశ సంస్కృతిని సాంప్రదాయాలను ముందు తరాలకు అందించడమే మా లక్ష్యం

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి మండలం వెంపటి గ్రామంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను మా గవర్నమెంట్ పాఠశాల లో ఘనంగా నిర్వహించడం జరిగింది. చిన్నారులు చిన్ని కృష్ణులు, ముద్దులొలికే గోపికమ్మ వేషధారణలో వచ్చి అలరించారు. విద్యార్థులతో ఉట్టి కొట్టించి సంస్కృతిని ప్రతిబింబించే పాటలకు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.విద్యార్థులు చక్కగా అభినయించారు.. ఆనంతరం ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకటరామనర్సమ్మ గారు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి పై స్థాయికి ఎదగాలని,ప్రతీ పండగకు సంబందించి కార్యక్రమాలను వాటి ప్రాముఖ్యత, ప్రాధాన్యత పిల్లలకు తెలిసేలా నిర్వహిస్తున్నామని,ఇలాంటి కార్యక్రమాల వలన పిల్లలకు మన సంస్కృతి సంప్రదాయాలు తెలుస్తాయి అన్నారు, విద్యార్థులకు ఆశీస్సులు అందజేసి శ్రీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాలకుర్తి ఎల్లయ్య,పాలకూరి జ్యోతి, మల్లెపాక రవీందర్, గుండ్ల ఆంజనేయులు, శీరోజు రమాదేవి, అబ్బగాని మంజుల విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విజయవాడ జాతీయ రహదారి విస్తరణ పనులను పర్యవేక్షించిన ఈటెల



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

జాతీయ రహదారుల అభివృద్ధిలో భాగంగా విజయవాడ జాతీయ రహదారి విస్తరణ పనులలో ఎక్కడైతే పిల్లర్లతో కూడిన ఫ్లైఓవర్స్ కావాలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ నేతృత్వంలో సెంట్రల్ అథారిటీ ఆఫ్ నేషనల్ హైవే శాఖ అధికారులతో కలిసి శనివారం పర్యటించి హయత్ నగర్ నుండి వనస్థలిపురం, పనామా వరకు సర్వే చేయడం జరిగిందని హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి,జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాల్లో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ వనస్థలిపురం, పనామ హయత్ నగర్ వద్ద పిల్లర్లతో కూడిన ఫ్లై ఓవర్ నిర్మాణం ఇతర రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టడానికి ప్రతిపాదన తీసుకురావడంతో కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ రూ.250 కోట్ల వ్యయంతో జాతీయ రహదారి అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయడం జరిగిందని ఎలివేటెడ్ కారిడార్ కూడా మంజూరు కావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ రోడ్డు రవాణా శాఖ ఏడిజి రాజీవ్ సింగ్, తెలంగాణ రీజినల్ ఆఫీసర్ ఎస్.కె పుష్ప, రోడ్డు భవనాల శాఖ ఎస్ ఈ ధర్మారెడ్డి, డి ఈ వెంకటేశ్వర రెడ్డి, ఏఈ శరత్ చంద్రా,బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి,కార్పొరేటర్లు మొద్దు లచ్చిరెడ్డి,బిజెపి మల్కాజ్గిరి పార్లమెంటు నియోజక వర్గం నాయకులు బండారి భాస్కర్, చింతల సురేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# చెట్లను పెంచడం.. నరకడమేనా..?

## పచ్చని చెట్లు- ప్రగతికి మెట్లు అంటే..?



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

మెదక్ మండలం మక్తభూపతిపూర్ నుంచి మల్కాపూర్ శివారులోని మల్లన్న ఆలయం వరకు రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటారు. లక్షలాది రూపాయలు ఖర్చు చేసి మొక్కలు ఏపుగా పెరిగేలా సంరక్షించారు. అయితే మెదక్ మండలం మల్కాపూర్ తండా శివారులో ఓ వ్యాపారి రైస్‌మిల్ నిర్మాణం చేపడుతున్నాడు. విద్యుత్ లైన్ ఏర్పాటు కోసం ఏపుగా పెరిగిన వందలాది చెట్లను ఇష్టారీతిగా నరికివేయించాడు. ఇదంతా జిల్లా కేంద్రానికి రెండు కిలోమీటర్ల దూరంలో జరిగినా.. అటవీశాఖ అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు' అంటూ ప్రభుత్వం మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతుంటే.. కొందరు అధికారుల నిర్లక్ష్యంతో పచ్చని చెట్లపై గొడ్డలివేటు పడుతోంది.రోడ్డు వెంట పచ్చని చెట్లు నరికివేస్తున్నా, అవి చెట్లు కాదు.. కొమ్మలు మాత్రమే అంటూ ఇటీవల వచ్చిన బీట్ ఆఫీసర్ చెబుతున్నారు. అలాగే రైస్‌మిల్లు నిర్మాణానికి అటవీ ప్రాంతం నుంచి వందలాది టిప్పర్ల మట్టిని తరలించారు. అయినా పట్టించుకోకపోవడంతో పలువురు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ వ్యవహారంలోనే గతంలో ఇక్కడ పనిచేసిన బీట్ ఆఫీసర్‌ను సస్పెండ్ చేసినట్లు సమాచారం. అయితే కొత్తగా వచ్చిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సైతం అదే తీరుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ఇదే విషయమై ఆయనను వివరణ కోరగా అది నా పరిధి కాదు.. పంచాయతీ కార్యదర్శికే సంబంధం అని చెప్పడం గమనార్హం.

### ఎలాంటి అనుమతులు లేవు

మెదక్ మండలం మక్తభూపతిపూర్, మల్కాపూర్ శివారులో చెట్లు నరికి వేసిన విషయమై తమకు ఎలాంటి సమాచారం లేదని మెదక్, రామాయంపేట రేంజ్ ఆఫీసర్లు తెలిపారు. విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

### నోటీసులు ఇస్తాం..

15 రోజులుగా మెదక్ మండలం మక్తభూపతిపూర్, శివ్వాయిపల్లి, మల్కాపూర్ పరిధిలో ఇష్టారాజ్యంగా చెట్లు నరికివేస్తున్నారు. అయినా పంచాయతీ కార్యదర్శి మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై మల్కాపూర్ పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా చెట్లు నరికివేసిన వారికి నోటీసులు ఇద్దామని అనుకుంటున్నామని తెలిపారు.

TIMES OF VARTHA (25-08-24)MAA_times of varha main (13-2).qxd 8/25/2024 6:07 AM Page 7



## సారు.. ఫసల్ బీమా ఎప్పుడు ఇస్తావు సార్..

టైమ్స్ ఆఫ్ వార్త – మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్



ఆపత్కాలంలో రైతులను ఆదుకునేందుకు కేంద్రం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా పథకం అమలుకు నోచుకోవడం లేదు.. ఈ సీజన్‌లో అయిన పథకం అమలు చేస్తారా..? లేదా? అనేది ఇప్పటివరకు ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదు. గతంలో ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం 40 శాతం, రాష్ట్రం 40 శాతం, రైతులు 20 శాతం ప్రీమియం చెల్లించాలనే ఆదేశాలు ఉన్నాయి. కానీ గత ప్రభు త్వం పథకాన్ని పక్కన పెట్టడంతో ప్రతికూల పరిస్థితుల్లో పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారు. పంట చేతికొచ్చే సమయంలో నష్టం వానాకాలం సాగు ప్రారంభమై రెండు నెలలవుతున్నా నేటికీ ఫసల్ బీమా పథకానికి మార్గదర్శకాలు విడుదల కాలేదు. దీంతో పంటలకు బీమా ఉందా లేదా..? అని రైతుల్లో ఆందోళన మొదలైంది. గతేడాది పంటలు చేతికొచ్చిన సమయంలో భారీ వర్షాలు పడడంతో పంటలు దెబ్బతిని కొంతమంది రైతులు నష్టపోయారు. ఇలాంటి తరుణంలో పంటలకు బీమా కల్పిస్తే రైతులకు కొంతలో కొంత ఆసరా ఉంటుంది. కాని పత్తి, పెసర, మినుము వంటి పంటలకు సంబంధించి జూలైలోనే గడువు ముగిసింది. వరి పంటకు మరికొద్ది రోజుల సమయం ఉంది. ఈ సమయంలో పథకం గడువు పొడిగిస్తారా? రాబోయే సీజన్‌లో అమలు చేస్తారా? అనే విషయంపై ప్రభుత్వం నుంచి స్పష్టత కరువైంది.

### ఈసారి కష్టమే..!

ప్రస్తుత వానాకాలం సీజన్ మొదట్లో సరైన వర్షాలు పడలేదు. దీంతో పంటల సాగు ఆలస్యమైంది. ఆగస్టులోనే వరిసాగు అధికంగా జరిగింది. ఈ సమ యంలో బీమా ఎలా వర్తింపజేస్తారని తెలి యని ప రిస్థితి. వానాకాలం మరో రెండు నెలలు మాత్రమే ఉంది. ఈలోపు భారీ వర్షాలకు కురిస్తే పంట చేతికందే సమయంలో నష్టపోవాల్సి ఉంటుంది. గడువు పెంచి పథకం అమలు చేయాలని రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. జిల్లాలో పంటల సాగు ఇలా.. జిల్లాలో వానాకాలం 3.73 లక్షల ఎకరాల్లో సాగువుతుందని అధికారులు అంచనా వేశారు. ఇప్పటివరకు 2.27 లక్షల ఎకరాల్లో వరి, జొన్న 29.22 ఎకరాలు, మొక్కజొన్న 1,578 ఎకరాలు, పత్తి 36,155, చెరుకు 14.34 ఎకరాలు, స్వీట్‌కార్న్ 122 ఎకరాల్లో సాగు అయిందని వ్యవసాయ అధికారులు తెలిపారు. మార్గదర్శకాలు రాలేదు ఫసల్‌బీమా అమలుకు ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి మార్గదర్శకాలు రాలేదు. రాగానే రైతులకు అవగాహన కల్పించి, పంటల బీమాకు చర్యలు చేపడుతాం. గోవింద్, డీఏఓ

## ఉపాధ్యాయ వృత్తిలో 35 ఏళ్ల అనుభవం

# ఆత్మ సంతృప్తినిచ్చింది..

### కుంట్లూరు హైస్కూల్ గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కస్తూరి శ్రీనివాసరావు

టైమ్స్ ఆఫ్ వార్త – ఎల్బీనగర్ ప్రతినిధి:



ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడిగా 35 సంవత్సరాల తన అనుభవం ఎంతో ఆత్మ సంతృప్తిని అందించిందని తన వద్ద విద్యనభ్యసించిన విద్యార్థిని విద్యార్థులు ఎందరో ఆయా రంగాల్లో నేడు ఉన్నత స్థాయికి చేరుకున్నారని,ఈ జన్మకు తనకు ఆ సంతృప్తి చాలునని జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యా యులు, పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ కుంట్లూరు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కస్తూరి శ్రీనివాసరావు భావోద్వేగానికి లోనయ్యారు. 35 సంవత్సరాల ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగి ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా కుంట్లూరు లోని ఎంజేఎన్ ఫంక్షన్ హాల్ లో శనివారం ప్రోగ్రెసివ్ రికాగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కస్తూరి శ్రీనివాసరావు ఉద్యోగ విరమణ అభినందన సభను పి ఆర్ టి యు టి ఎస్ అబ్దుల్లాపూర్ మెట్ మండల శాఖ అధ్యక్షులు కొండల్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా కుంట్లూరు ప్రభుత్వ హై స్కూల్ విద్యార్థినిలు కస్తూరి శ్రీనివాసా రావు కు స్వాగతం పలుకుతూ సభా వేదిక వద్దకు తీసుకువచ్చారు.అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ జ్యోతి ప్రజ్వలన గావించి అనంతరం కస్తూరి శ్రీనివాసరావు




దంపతులకు పాదపూజ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కూర రఘువోత్తమ్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి.సుశిందర్ రావు ముఖ్య అతిథులుగా విచ్చేసి కస్తూరి శ్రీనివాసరావు దంపతులను ఘనంగా సత్కరించి అభినందిస్తూ ఒక ఉపాధ్యాయుడు మాత్రమే విద్యార్థులను పోలీసు లాయర్ డాక్టర్ ఇంజనీర్ లుగా తీర్చిదిద్దే అవకాశాన్ని కలిగి ఉంటారని, అందులో కస్తూరి శ్రీనివాసరావు ముందు వరుస లో ఉంటారన్నారు. ఆయన తన విద్యార్థులతో ఉపాధ్యాయుడుగా కాకుండా స్నేహితుడిగా నడుచుకుంటూ వారితో మమేకమై వారికి చదువు పట్ల ఆసక్తి పెంచేలా కృషి చేశారన్నారు.ఆయన సర్వీసులో ఎందరో విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. రిటైర్మెంట్ తో ఆయన సేవలు ముగిసి పోలేదని,ఆయన అనుభవాన్ని నేటి ఉపాధ్యాయులు ఉపయోగించుకోని విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమానికి పి ఆర్ టి యు నాయకులు, పూర్వ విద్యార్థులు, అభిమానులు, ఆత్మీయులు విచ్చేసి పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో ఘనంగా సత్కరిం చి ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థు లు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అబ్దుల్లాపూర్ మెట్ ఏంఈఓ వెంకట్ రెడ్డి, పింగళి శ్రీపాల్ రెడ్డి, బీరెల్లి కమలాకర్ రావు, పూల రవీందర్, గోవర్ధన్ యాదవ్, మహేందర్ రెడ్డి, పత్రికా సంపాదక వర్గ సభ్యులు జగన్మోహన్,కృష్ణారెడ్డి, మురారి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ రాజేశ్వరి,కుంట్లూరు హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు అరుణ సురేఖ, ఉపాధ్యాయులు భాగ్యమ్మ, శ్రీదేవి,శ్రీనివాస్,రామ్మోహన్ రెడ్డి, మురళీకృష్ణ, సతీష్, జోర్కా రాము,హై స్కూల్ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ట్రై సైకిళ్లు పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్



మండలం కేంద్రంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని, విక్రమార్క, చేతులమీదుగా ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో శనివారం దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా .నందిని విక్రమార్క మాట్లాడుతూ. అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 18 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.పేదలకు వైద్యం నిమిత్తం ఆసుపత్రుల్లో పేద విద్యార్థులకు సహాయసహకారాలు అందించడం జరిగిందన్నారు. దివ్యాంగులకు అమ్మ ఫౌండేషన్ ద్వారా ట్రై సైకిళ్లు అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో అమ్మ ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన శాసనసభ్యులు మందుల సామేల్

టైమ్స్ ఆఫ్ వార్త – సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి మండల పరిధిలోని తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో సిబ్బంది బృందం చే మండలంలోని గత ఆరు నెలల నుండి కల్యాణ లక్ష్మి చెక్కులను పేద ఆడబిడ్డలకు వరము లాంటి ఒక లక్ష 1.116 రూపాయల చెక్కును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉత్తంకుమార్ రెడ్డి ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామిల్ కృషితో ఈ తుంగతుర్తి మండలానికి 105 చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ఆడపడుచులకు అక్క చెల్లెలకు అన్నదమ్ములకు కృతజ్ఞతలు తెలియపరుస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అతిపెద్ద బడ్జెట్ రిలీజ్ చేయడంతో ఈరోజు తుంగతుర్తి నియోజకవర్గానికి అధిక నిధులు రావడం జరిగిందన్నారు. ఈ నియోజకవర్గంలోని తుంగతుర్తి మండలానికి అధిక నిధులను కల్యాణ లక్ష్మి చెక్కులకు వినియోగించడం జరిగిందన్నారు, కావున మన నియోజకవర్గంలోని నూతనంగా పెళ్లిళ్లు చేసుకున్న మహిళలకు ఆడపడుచులకు ఈ కల్యాణ లక్ష్మి వరము లాంటిది అన్నారు పేద కుటుంబంలో పుట్టిన ఆడబిడ్డకు వరం లాంటిది అన్నారు మీ కుటుంబంలో ఆడబిడ్డ పుట్టడం తో ఖర్చులు పెరుగుతున్న సందర్భంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆచితూచి ప్రభుత్వ నిధులను కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ స్కీమును పెట్టి మన రాష్ట్రంలోని ఆడ బిడ్డలకు అందరికీ అన్ని కులాలకు సమానంగా కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేయడం జరుగుతుందన్నారు. ఇంకా కొంతమందికి రెండవ లీస్టు కూడా త్వరలోనే ఇస్తామని మండల ప్రజలకు హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో తాసిల్దార్



సిబ్బంది కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి.గోవర్ధన్,మైనేని మాధవరావు. పూసపెల్లి బిక్షం.తిరుమలగిరి మండల అధ్యక్షుడు నరేష్.మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనార్ధన్,రాములు,లా కావత్ హేమల. పలు గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు గ్రామ శాఖ అధ్యక్షులు మండలంలోని పలు గ్రామాల మహిళలు పాల్గొన్నారు

## రుణమాఫీ చేయాలని మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి ఆధ్వర్యంలో

# అన్నదాతలు ధర్నా..

### సంఘీభావం తెలిపిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



టైమ్స్ ఆఫ్ వార్త – సంగెం:

గత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో కుంటుపడిన వ్యవసాయ రంగాన్ని పండుగ అనే స్థాయికి తీసుకువచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శనివారం సంగెం మండలం కాపులకనపర్తి గ్రామంలోని సొసైటీలు చింతలపెల్లి, కనపర్తి సహకార సంఘాల్లో సుమారు 2500 మంది రైతులకు రూ.2 లక్షల రూపాయలు రుణమాఫీ కాలేదని నిరసిస్తూ, కాంగ్రెస్ రైతు రుణమాఫీ మోసంపై బీఆర్ఎస్ రణం రైతన్న ధర్నా కార్యక్రమాన్ని రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రైతులతో కలిసి ధర్నాలో పాల్గొని, మద్దతు తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ అందించాలని, లేదంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు క్షమాపణ తెలపాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, రోజుకోకటిగా అబద్దాలతో పాలన సాగిస్తున్నారని, దీన్ని ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారన్నారు. రైతు రుణమాఫీ మోసంతో నిర్ధారణ అయ్యిందన్నారు. రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రభుత్వం రుణమాఫీ చేయాలని, లేదంటే రైతులతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### కాపులకనపర్తి పీఏసిఎస్ చైర్మెన్ వివరణ



కాపులకనపర్తి పీఏసిఎస్ చైర్మెన్ దొమ్మటి సంపత్ మాట్లాడుతూ.... ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ సహకారం కొరకు రైతు రుణమాఫీపై గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ పసునూరి దయాకర్‌తో కలిసి చెన్నైలోని హెడ్ ఆఫీసులో జిఎంను కలిసి, మా సొసైటీ రైతుల రుణమాఫీపై మాట్లాడాము. వారు దానికి సహకరిస్తామని తెలిపారని అన్నారు. అనంతరం హైదారాబాద్ లోని సెక్రటేరియట్ లోని రాష్ట్ర వ్యవసాయశాఖ కార్యదర్శిని కలిసి రైతు రుణమాఫీపై మాట్లాడగా, వారు సానుకూలంగా స్పందించారని అన్నారు. తప్పగుండా మా సొసైటిలోని రైతులకు రుణమాఫీతో అన్నదాతలను ఆదుకోవాలని, స్థానిక ఎమ్మెల్యే, వ్యవసాయశాఖ మంత్రి రుణమాఫీపై చర్చించి, సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి రైతులకు రుణమాఫీని అందించి, అన్నదాతలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## యువత చెడు వ్యసనాలకు బానిసలవ్వొద్దు

### జీఎంపిఎస్ మండల నాయకుడు రాజు

టైమ్స్ఆఫ్ వార్త-ఐనవోలు:



హన్మకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలో జీఎంపీఎస్ మండల నాయకులు నల్లబెట్టా చిన్న రాజు మాట్లాడుతూ....మంచికీ చెడుకు తెలియని వయసులో యువత మద్యానికి, డ్రగ్స్ కు, అలవాటు పడి యువత వారి భవిష్యత్తును చేతులారా కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లితండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వడం ద్వారా రోడ్డు ప్రమాదాలకు గురి అవుతున్నారని, చిన్న వయస్సులో యువత మరణాలు సంబవించి, ఎందరో యువతులు వితంతులుగా మారుతున్నారు. మద్యంతో పాటు డ్రగ్స్ మత్తులో చేతికి అందిన కుమారులు మరణించి, ఎందరో తల్లి తండ్రులకు కడుపు కోత మిగులుస్తున్నారని దయచేసి గ్రామంలో రాబోయే ప్రజాప్రతినిధులు మద్యం మహమ్మారిని అరికట్టాలన్నారు. ముఖ్యంగా యువతకు కళా రూపంలో గ్రామ ప్రజలను చైతన్య పరచాలని సూచించారు. ఎవరైనను అపరిచిత వ్యక్తులు, చెడు వ్యసనాలకు బానిసలైన యువత ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే పోలీసు అధికారులకు తెలియజేయాలని తెలిపారు.

## బస్సు డిపో ఆమలుకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి వినతి పత్రం

### తిరుమలగిరి బస్సు డిపో సాధన కమిటీ

టైమ్స్ ఆఫ్ వార్త – సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మున్సిపాలిటీ బస్సు డిపో సాధన కమిటీ ఆధ్వర్యంలో తిరుమలగిరి మండల కేంద్రంలో బస్సు డిపోని ఏర్పాటు చేయాలని కోరుతూ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభా కర్‌ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, మంత్రి స్పందిస్తూ పరిశీలించి న్యాయ చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సాధన కమిటీ కన్వీనర్ కడెం లింగయ్య యాదవ్, సభ్యులు తిరుమలగిరి మున్సిపాలిటీ రెండో వార్డ్ కౌన్సిలర్ చరబోయిన హనుమంతు యాదవ్,అనంతుల శ్రీనివాస్,కట్కూరి ఉపేందర్, వేల్పుల లింగయ్య, యాదవ్, నలుగురి రమేష్, ఎస్ కే యాకూబ్ పాషా, రూపాని రాములు,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

